ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ 37

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

నంపుటి 17 నంచిక 223 | విజయవాడ, ఫిబ్రవరి 15, 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

ఎలక్షన్ పబ్లిసిటీ

1977 మార్చిలో జరగబోవు ఎన్నికలకు కావలసిన బాల్‌పోస్టర్లు, కోరణములకు పనికివచ్చు కాగితపు అందాలు, లేడీలు, వగైరాలు సకాలములో సప్లయి చేయగలము.

గ్రామ్స్ SUDHAPRINT
ఫోన్లు: నెం 74567, 77999, 86256, 74638

సుధాకర్ లితో ప్రింటర్స్,
ఉర్వశి థియేటర్ ఎదుట,
గాంధీనగర్, విజయవాడ-3.

'మోడరన్‌రూఫ్' MRF 'మోడరన్‌రూఫ్'

నివాస గృహములకు, కోళ్ళ పారములకు, టూరింగు సినిమా హాలులకు పశువుల పాకలకు, కాడు షెడ్లకు మొదలైన అన్నిరకముల కట్టడములకు మా మోడరన్ రూఫ్ ఆస్బెస్టాస్ రేకులు విరివిగా ఉపయోగపడుచున్నవి. కట్టుబడి విధానమునకు మాతో సంప్రతింపండి.

శ్రీ వెంకట రమణా ట్రేడర్స్,
చెట్ల బజారు, గవర్నరుపేట — విజయవాడ-2



విజయవాడ, బందరు నియోజకవర్గాల నుంచి పోటీకి మురహరి, అంకినీడు నామినేషన్‌లు

చిత్తూరులో రాజగోపాలనాయుడు, తిరుపతిలో బాలకృష్ణయ్య,

ఖమ్మం నుంచి జలగం కొండలరావుల అభ్యర్థిత్వం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14— రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ గోదె మురహరి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ నియోజకవర్గం నుంచి నేడు తమ నామినేషన్ దాఖలు చేశారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, ఏ. పి. పి. కార్యదర్శి శ్రీ పావన వీరరాఘవరావు ప్రభృతులతోకలిసి ఆయన నేటి ఉదయం బందరువెళ్ళి తమ నామినేషన్‌ను దాఖలు చేశారు.

శ్రీ మురహరి నేటి ఉదయమే ఇక్కడకు వచ్చారు. వెంటనే ఆయన ప్రాంతీయ కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యాలయం ప్రారంభోత్సవ సభలో పాల్గొన్నారు.

పిటి కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలను ఆయన ఈ సమావేశంలో కలుసుకున్నారు. కాంగ్రెసు విజయానికి పనిచేయ్యంగా, దీక్షతో పనిచేయవలసిన ఆవశ్యకతను ఆయన వారికి వివరించారు.

ఏ. పి. ఐ. అభ్యర్థి అయిన శ్రీ దాసరి నాగభూషణరావు కూడా నేడు బందరులో తమ నామినేషన్ దాఖలు చేశారు.

జనతా పార్టీ అభ్యర్థి అయిన శ్రీగొట్టిపాటి మురళీమోహన్ బహుశా రేపు తమ నామినేషన్ దాఖలు చేయగలమని ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలిపారు.

శ్రీ మురహరి, శ్రీ మురళీమోహన్ అభ్యర్థిత్వాలు నిన్ననే ఖరారు అయాయి.

విజయవాడ స్థానానికి పోటీ చేసే మార్క్సిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ నంధూరి ప్రసాదరావు ఇదివరకే తమ నామినేషన్‌ను దాఖలు చేయడం జరిగింది.

శ్రీ అంకినీడుచే నామినేషన్ దాఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 14— లోకసభ ఎన్నికలలో కృష్ణాజిల్లా బందరు నియోజకవర్గం నుంచి కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రద్దయిన లోకసభలోని సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు నేటి ఉదయం 11.30 గంటలకు ఇక్కడ కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు శ్రీ పి ఎస్. రావు ఎదుట తమ నామినేషన్‌ను దాఖలు చేశారు.

నామినేషన్‌ను దాఖలు చేయడానికి శ్రీ అంకినీడు గుడివాడ నుంచి పెద్దఖర్చులేకుండా, చిన్నకార్లు, బస్సులతో పెద్దఎత్తున ఊరేగుతూ వచ్చారు.

అంగలూరు, గుడ్లవల్లేరు, కపుతరం, పెడన మొదలయిన గ్రామాలలో ప్రజలు వీరికి హార్దికమైన స్వాగతం పలికారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీ చనమోలు వెంకటరావు, శాసనసభ్యులు శ్రీ కతారి సత్యనారాయణరావు, శ్రీకొణరామనాథం, జిల్లా నాయకులు, అన్ని శాసనసభా నియోజకవర్గాలకు చెందిన ప్రముఖులు, పెక్కుమంది కార్యకర్తలు ఊరేగింపులో పాల్గొన్నారు.

ఊరేగింపుగా వెళ్ళేటప్పుడు ఎట్టతాన్ని త్రివర్ణ ఎతాకాల తోరణాలతో, వినాదాల బ్యానర్లతో శోభాయమానంగా అలంకరించారు.

ఈ ప్రాంతంలో ఎన్నికల వాతావరణం నేడే ప్రారంభమయినది

శ్రీ జలగం కొండలరావు

ఖమ్మం, ఫిబ్రవరి 14—ఖమ్మం లోక సభ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయడానికి శ్రీ జలగం కొండలరావు నేడు తన నామినేషన్ సమర్పించారు.

శ్రీమతి రాదాబాయి ఆనందరావు భద్రాచలం గిరిజన ప్రత్యేకస్థానానికి పోటీచేయడానికి కాంగ్రెసు అభ్యర్థినిగా నేడు నామినేషన్ దాఖలు చేశారు.

ఈ ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు ఇక్కడి కాంగ్రెసు భవన్ నుంచి పెద్ద ఊరేగింపులో కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు.

చిత్తూరు నుంచి శ్రీ పి. రాజగోపాలనాయుడు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, ఫిబ్రవరి 14—చిత్తూరు, తిరుపతి నియోజకవర్గాలనుంచి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ పి రాజగోపాలనాయుడు, శ్రీ టి. బాలకృష్ణయ్య (రద్దు అయిన లోక సభ సభ్యుడు) నేడు కిక్కడ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ముందు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెసు కార్యకర్తలు 500 మంది ఊరేగింపుగా వెళ్ళి మహాత్మా గాంధి విగ్రహానికి పూలదండ వేశారు.

పాండిచ్చేరిలో ప్రజాస్వామ్యకాంగ్రెస్

పాండిచ్చేరి, ఫిబ్రవరి 14— కేంద్రపాలిత ప్రాంతం పాండిచ్చేరిలో ప్రజాస్వామ్య కాంగ్రెస్-పార్టీ విభాగం ఏర్పాటైంది.

కాంగ్రెసు ఎన్నికల ప్రచారంలో మూడు ముఖ్య నినాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14 — కాంగ్రెసుపార్టీ తన ఎన్నికల ప్రచారానికి మూడు నినాదాలను ముఖ్యంగా ఎంచుకుంది.

ప్రజాస్వామ్యపరిరక్షణకు, పేదరికం నిర్మూలనకు, సమసమాజ నిర్మాణానికి కాంగ్రెసునే ఓటు వేయవలసిందిగా కాంగ్రెసుపార్టీ విడుదల చేసిన బాల్‌పోస్టర్‌లో విజ్ఞప్తి చేయడం జరిగింది.

పోస్టర్‌కు పైభాగం ఇరువైపుల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చిత్రాలను, అడుగుభాగాన రెండు వైపుల కాంగ్రెసు ఎన్నికల చిహ్నమైన "ఆవు దూడ" చిత్రాలను చిత్రించడం జరిగింది.

గులాబి తోటలో అహ్మద్ సమాధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ భౌతిక కాయాన్ని నిన్న ఇక్కడ జామా మసీదు ఆవరణలోని గులాబితోటలో సమాధి చేశారు.

1969లో మృతి చెందిన డాక్టర్ జాకీర్ హుస్సేన్ భౌతిక కాయాన్నికూడా ఇక్కడ జామియా మిలియా ఆవరణలోని గులాబి తోటలో సమాధి చేశారు.

పదవిలోవుండి మృతి చెందిన ఇద్దరు రాష్ట్రపతుల భౌతికకాయాలను గులాబి తోటలో సమాధి చేయడం విశేషం.

ఆ రెండు సందర్భాలలోను మౌలానా ముఫ్తీ అతీఖర్ రహమాన్ ఉస్మాని "నమాజ్-ఇ-జనాజా" నిర్వహించారు.

75-76 లో జాతీయాదాయం 8.8 శాతం పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— కేంద్ర గణాంక సంస్థ త్వరగా తయారు చేసిన అంచనాల ప్రకారం 1975-76లో జాతీయాదాయం స్థిరంధరలలో 8.8 శాతం పెరిగింది. ఆ అంచనాలు నేడు ప్రచురితమయినాయి. తలసరి సగటు ఆదాయం 6.6 శాతం పెరిగింది.

1974-75లో జాతీయాదాయం 0.2 శాతం పెరుగగా, తలసరి సగటు ఆదాయం 1.7 శాతం తగ్గింది.

1980-81వ సంవత్సరం ధరల ప్రాతిపదికన 1975-76లో నికర జాతీయాదాయం 21,952 కోట్ల రూపాయలు. తలసరి సగటు ఆదాయం 366 రూపాయలు. 1974-75లో అది 20,183 కోట్లు: 343 రూపాయలుగా ఉండినవి.

లోకాంతరు

"చక్కగా సరిపోయాడు. మనకు ఇంభవంటే కుంచి అభ్యర్థి కొరకరు! హైటు పెయిటు అన్నీ చూచుకోవాలి కదా!"

ప్రజాస్వామ్య కాంగ్రెస్, జనతా పార్టీల తరపున ప్రచారం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— లోకసభకు జరుగ మన్న ఎన్నికలలో కొత్తగా ఎర్పడిన ప్రజాస్వామ్య కాంగ్రెస్, జనతాపార్టీల అభ్యర్థుల తరపున తాను ప్రచారం చేయాలని నిర్ణయించినట్టు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ నివాస గృహంలో విలేకరుల సమావేశంలో శ్రీమతి పండిట్ ప్రసంగిస్తూ తాను ప్రజాస్వామ్య కాంగ్రెసులోగాని, మరేఇతర పార్టీలోగాని చేరాలని అనుకోవడం లేదని స్పష్టంచేశారు.

శ్రీమతి పండిట్ విలేకరుల సమావేశంలో ప్రసంగించే సమయంలో శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ బహుగుణ కూడా అక్కడ వున్నారు.

ఏడు సంవత్సరాల క్రితం శ్రీమతి పండిట్ రాజకీయాల నుంచి విరమించుకున్నారు. జాతీయ జీవితంలో ఇప్పుడు ప్రజాస్వామ్య విలువలు, మానవతావు విలువలు తగ్గిపోతున్నాయని ఈ పరిస్థితిని నిరోధించడానికే తాను తిరిగి రాజకీయ జీవితంలో అడుగు పెట్టామని శ్రీమతి పండిట్ అన్నారు.

తనకు యిప్పుడు ఎటువంటి పదవినీ చేపట్టాలన్న ఆకాంక్ష లేదని, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నందుకు ప్రతిఫలంగా ఇదివరకు తమకు అనేక పున్నత పదవులు లభించాయని ఆయన వివరించారు.

శ్రీ సంజయ్ గాంధి ప్రజాసేవా జీవితం గురించి అడిగిన ప్రశ్నకు శ్రీమతి పండిట్ సమాధానం చెబుతూ "సంజయ్ నాకు పనుమడు. అతడు చేస్తున్న పనులపై నేను వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం కలిపించడంలేదు. అతడి భర్యలు మంచివో కాదో ప్రజలే నిర్ణయించాలి" అని అన్నారు.

తమ రాజకీయ వైఖరి గురించి అడిగితే అమెరికా ప్రజలంటే తమకు ఎంతో యిష్టమని. అయితే అమెరికా విదానాలు తమకు నచ్చవు కలిగిస్తుంటాయని అన్నారు. సోవియెట్ యూనియన్ అన్నా, సోవియెట్ ప్రజలన్నా తమకు ఎంతో యిష్టమని. అయితే తాను కమ్యూనిస్టును కానని శ్రీమతి పండిట్ వివరించారు.

అహ్మదాబాద్, ఫిబ్రవరి 14— వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం వహించే జనత ఫ్రంటర్సి పార్టీ గాంధీనగర్, అహ్మదాబాద్‌ల నుండి పార్లమెంటు ఎన్నికలలో తమ అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయించింది.

పాకిస్తాన్‌లో తీవ్ర భూకంపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— నేటి తెల్లవారుజామున రావల్పిండి, ఇస్లామాబాద్ ప్రాంతాలలో తీవ్ర భూకంపం సంభవించినట్టు రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

ఈ భూకంపం కొలంది సెకండ్లపాటు సంభవించింది. ఆస్తి లేదా ప్రాణనష్టం జరిగినట్టు వార్తలు అందలేదని ఆ రేడియో తెలియజేసింది.

అధికార భాషా సంఘం చైర్మన్ శ్రీ వావిలాల రాజీనామా: ముఖ్యమంత్రికి లేఖ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14 —వచ్చేలోక సభ ఎన్నికలలో తాను పనిచేయడం ప్రతిపక్ష అభ్యర్థులను బలపరుస్తున్నందువల్ల "రాజకీయమైన నైతిక కారణంగా" తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు అధికార భాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ముఖ్యమంత్రికి నేడు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సమర్పించిన లేఖలో, అధికార భాషగా తెలుగు అమలు జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలన చేయడానికి, అధికార భాషా సంఘాన్ని ఏర్పాటుచేసి, అధికార పార్టికి చెందక పోయినా తనను ఆ సంఘానికి అధ్యక్షుడుగా నియమించినందుకు, ఆ విధంగా అధికార భాషగా తెలుగును అమలుజరిపే కృషికి దోహదపడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంతవరకు అన్ని అవకాశాలు కలిగించి, అధికార భాషగా తెలుగును అమలు జరిపే కృషికి తాను తోడ్పడే పిలుపుకలిగించినందుకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు, అధికార భాషా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావుకు, మంత్రి వర్గ సహచరులకు, సంఘం కార్యదర్శి శ్రీ జి రామకృష్ణారావుకు, అధికార భాషా సంఘంలోని సభ్యులకు, నిర్వాహకులకు శ్రీ వావిలాల తన హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. అధికార భాషగా తెలుగును అమలు జరిపే కృషిలో ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వెల్లడించారు.

"సీట్లకే పోట్లాడుకొంటున్న జనతా పార్టీ అధికారంలోకి వస్తే కల్లోలం తప్పదు"

—గుంటూరు సభలో మంత్రి శ్రీ రఘురామయ్య ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 14— జనసంఘం తదితర మతవర్గ పక్షాలతో కూడిన జనతా పార్టీని కలగూరగంపగా కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి ఉదయం ఇక్కడ గుంటూరు పార్లమెంటరీ ప్రచార కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

స్థానిక చంద్రమౌళినగర్‌లోని శ్రీ రాయపాటి వీరయ్య గృహంలో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు.

శ్రీ రఘురామయ్య తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ తమను ఓడించడానికి పెద్ద వ్యక్తులు సిద్ధపడుతున్నారని. కాని అంతిమ విజయం తమదేనని ప్రకటించారు.

నీల్లి సంజీవరెడ్డిలో కలహించుకుంటున్న జనతా పార్టీ అధికారంలోని వచ్చినా, పదవులు పంపిణీలో ఆ పార్టీలోని వివిధ వర్గాలు పరస్పరం కొట్టుకోవడంలో సందేహం లేదని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి నాయకత్వంతో దశాబ్దాలుగా దళితజాతుల సేవ చేస్తున్న కాంగ్రెసు పార్టీ పార్లమెంటరీ ఎన్నికలలో ఏ పరిస్థితులలోనైనా మెజారిటీని సాధిస్తుందని తమతో న్యూఢిల్లీలో రహస్యంగా తెలియజేసిన ప్రతిపక్షాల నాయకులు అనేకమంది ఇక్కడికి వచ్చి జనతాపార్టీ ప్రభుత్వం స్థాపిస్తుందని వినాదాలు చేయడం హాస్యాస్పదమని శ్రీ రఘురామయ్య విమర్శించారు.

తమచూపుమేరలో అధికారం పొందలేని ఈ పార్టీ అభ్యర్థులు నలుగురు ఎన్నికైనా వారు చేసే సేవ ఏమీవుండదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యం, నియంతృత్వం మధ్య జరిగే ధర్మయుద్ధమని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని కాని ఈ ఎన్నికలలో పోటీ అరాజక పరిస్థితులకు, క్రమశిక్షణా బద్ధమైన అభివృద్ధికి జరిగే యుద్ధమని మంత్రి వర్ణించారు

భారతదేశం అభివృద్ధికి దశాబ్దాలుగా కృషిచేస్తున్న కాంగ్రెసు సంస్థను పటిష్ఠం కావించడానికి ప్రజలు కృషిచేసి ఎన్నికలలో పనవిజయం సాధించాలని ఆయన ఉద్బోధించారు.

వ్యక్తిగత విమర్శలకు తాము ఎప్పుడూ పాల్పడలేదని, వాటికి రాజకీయాలలో తావు లేదని, శ్రీమతి గాంధి కుటుంబానికి నేను సేవలు చేస్తానని అన్నానని శ్రీ సంజీవ రెడ్డి విమర్శించారని రాష్ట్రపతి పదవి పట్టుకై శ్రీమతి గాంధికి ఆయన ఎనలేని సేవలు రహస్యంగా చేయడానికి ప్రయత్నించడం తమకు తెలుసునని శ్రీ రఘురామయ్య అన్నారు.

స్వాతంత్ర్యంతో రాష్ట్రపతి పదవి ఎన్నికలలో ఓడిపోయిన శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు నుంచి వైదొలగిన తర్వుపరి కాంగ్రెసు సంస్థకు తాము ఎంతో సేవ జేశానని అనడం హాస్యాస్పదంగా వున్నదని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యుడిగా ఈ ప్రాంతానికి సేవ ఏమిచేశానని కొందరు ప్రశ్నిస్తున్నారని. నేను ఏమిచేసింది అందరకు తెలిసిన విషయమేనని కాని అన్నీ చేశానని తాము చెప్పలేదని ఆయన అన్నారు.

కాంగ్రెసును ఓడించడమే మార్క్సిస్టుపార్టీ ముఖ్య లక్ష్యం

విజయవాడ సభలో శ్రీ సుందరయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14— పౌరహక్కులు, మాట్లాడే స్వేచ్ఛ లేకుండాచేయడమే కాక, కొర్కెలు వెలిబుచ్చడానికి కూడా ఆస్కారం లేకుండా ఆత్యయిక స్థితిని విధించిన కాంగ్రెసు పార్టిని ఓడించాలన్న ప్రధాన లక్ష్యంతో తమ పార్టీ ఎన్నికలలో పోటీ చేస్తున్నదని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య పునరుద్ఘాటించారు.

నేటి ఉదయం "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శ్రీ సుందరయ్య ప్రసంగించారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

కడచిన ఏడాదిన్నర కాలంలో ఏర్పడిన విపరీత పరిస్థితి స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ ఏర్పడలేదని శ్రీ సుందరయ్య అన్నారు. ప్రతిపక్ష నాయకులను విచక్షణారహితంగా నిర్బంధించడం, పత్రికలపై అదుపుపెట్టడం, రాజ్యాంగాన్ని ఇష్టంవచ్చినట్టు మార్చివేయడంవంటి వివిధ చర్యలను చిత్తంవచ్చినట్టు చేపట్టడం జరిగిందని ఆయన విమర్శించారు.

ఇలాంటి పరిస్థితి తిరిగి మరెప్పుడూ ఏర్పడకుండా వుండడానికే కాంగ్రెసుకు, దానిని బలపరుస్తున్న కమ్యూనిస్టు పార్టీని తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. జనతా పార్టీ ప్రభుత్వం వస్తే ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని కొంత కాలంపాటైనా మెరుగైన పాలన, కనీసం పౌరహక్కులైనా వుండగలవని తమ పార్టీ ఆశిస్తున్నదని శ్రీ సుందరయ్య ఆశాభావం వెలిబుచ్చారు.

అయితే జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడితే, అది గైకొనే అభ్యుదయకరమైన చర్యలను అన్నింటినీ ప్రభుత్వం వెలుపల వుండి మాత్రమే తమ పార్టీ బలపరుస్తుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కాంగ్రెసును పూర్తిగా ఓడించడం లేదా అత్యయిక స్థితి ప్రకటన వంటి తీవ్రతర చర్యలు గైకొనలేని విధంగా మెజారిటీ తగ్గేటట్టు చూడడం ప్రతిపక్షాల బాధ్యత అని ఆయన అన్నారు.

అందువల్లనే గెలవడానికి వీలువున్న స్థానాలలో తమ పార్టీ పోటీచేసి, ఇతర స్థానాలలో జనతా పార్టీని సమర్థిస్తున్నదని ఆయన చెప్పారు.

ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితి ఏ విధంగా వుంటుందో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

కేరళలో మార్క్సిస్టు ప్రంట్ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు.

రాష్ట్రంలో జనతాపార్టీతో సీట్లపర్దుబాట్ల గురించి వివరిస్తూ, ఖమ్మం సీటును తమకు వదలివేసినందుకు హర్షం వ్యక్తంచేశారు.

సి. పి. ఐ. తప్పకుండా ప్రచారాన్ని ఎదుర్కొనడానికే విజయవాడలో తాము ప్రదర్శనంగా పోటీ చేస్తున్నామని. జనతాపార్టీ తన అభ్యర్థిని ప్రకటించినప్పటికి "స్నేహపూర్వకంగా"నే తాము పోటీచేయగలమని శ్రీ సుందరయ్య చెప్పారు.

అయితే జనతాపార్టీ విజయవాడ సీటుకు తన అభ్యర్థిని కొన్ని రోజుల తర్వాత అయినా ఉపసంహరించుకొనగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

కోస్తా జిల్లాల కాంగ్రెసు ప్రచార కార్యక్రమాలకు అంకురార్పణ

విజయవాడలో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14—ప్రాంతీయ కార్యాలయం ప్రారంభంతో కోస్తా ఆంధ్ర జిల్లాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారకార్యక్రమానికి అంకురార్పణ జరిగిందని చెప్పవచ్చు.

ఇక్కడి ఆంధ్రరత్న భవన్‌లో ఈ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంజరిగింది. శ్రీకాకుళంనుంచి నెల్లూరు జిల్లావరకు కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఈ కార్యాలయం సమన్వయం చేస్తుంది. పి పి సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లిపావన వీరరాఘవరావు ఈ కార్యాలయ బాధ్యతలను నిర్వర్తిస్తారు.

కోస్తా జిల్లాల కాంగ్రెసు అభ్యర్థులకు కావలసిన పోస్టర్లు, కరపత్రాలు, వాహనాలు తదితర ప్రచార సామగ్రిని ప్రాంతీయ కార్యాలయం సమకూరుస్తుంది.

నేటి ఉదయం రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య కార్యాలయాన్ని ప్రారంభిస్తూ. కాంగ్రెసుకు అఖండ విజయాన్ని చేకూర్చడానికి కార్యకర్తలు సమైక్యంగా, దీక్షతో కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. జనతా పార్టీ 1971 నాటి గ్రాండ్ అలయన్స్ మినహా మరొకటికాదని ఆయన స్పష్టం చేశారు.

ఇదే సందర్భంగా విడుదల చేసిన కాంగ్రెసు ప్రచారం పోస్టర్లను రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ విడ

(మిగతా 5 వ పేజీలో)



రాష్ట్రపతి భవన్‌పై అపసవ్యమైన జాతీయ పతాకం

సతారానుంచి పోటీకి వై.బి. చవాన్ నామినేషన్

సతారా, ఫిబ్రవరి 14—విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ రానున్న లోకసభ ఎన్నికలలో సతారా నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయడానికి నేడిక్కడ కలెక్టరి ఆఫీసులో తన నామినేషన్ దాఖలు చేశారు. శ్రీ చవాన్ ఈ నియోజకవర్గంనుంచి లోక సభకు పోటీ చేయడం వరుసగా ఇది మూడవ ఎన్నిక.

శ్రీ చవాన్ వెంట మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. మోహితే, శ్రీ కిసాన్ వీర్, శ్రీ టి. లక్ష్మణరావు తో పాటు పలువురు జిల్లా కాంగ్రెసు నాయకులు వున్నారు.

రద్దయిన లోకసభలో కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి ప్రేమలాబాయ్ చవాన్ కూడా సతారా జిల్లాలోని కరాడ్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి కలెక్టరు ముందు తన నామినేషన్ దాఖలు చేశారు. ఈమె లోకసభకు పోటీ చేయడం వరుసగా ఇది రెండవ ఎన్నిక.

తన భర్త మృతి కారణంగా 1973 లో జరిగిన ఉపఎన్నికలో ఇదే నియోజకవర్గం నుంచి ఈమె పోటీ లేకుండా గెలుపొందారు.

శ్రీ చవాన్ తొలుత కాడులో ఇక్కడికి రాగానే సగరం పశ్చిమవార్డులో "నిండిన్లా గణపతి"గా ప్రఖ్యాతి పొందిన పురాతనమైన గణేశ్ ఆలయాన్ని సందర్శించారు. ఆయన అక్కడ ప్రార్థనలు జరిపి, దేవుని ఆశీస్సులను అర్థించారు.

తర్వాత ఆయన జిల్లా కాంగ్రెసు కమిటి ఆఫీసుకువెళ్ళి, తన నామినేషన్ పత్రాన్ని పూర్తిచేశారు.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పశ్చిమాసియా ప్రతిష్టంభన

పశ్చిమాసియా సమస్య ప్రతిష్టంభన దశను దాటి బయటపడక పోవడానికి రెండే రెండు ముఖ్య ప్రతిబంధకాలున్నాయి. ఒకటి—ఇజ్రాయెల్ పైఖరి, రెండవది—పాలస్తీనా విమోచన సంస్థ పైఖరి.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్‌వాల్డీమ్ ప్రకటన ప్రకారం ఇప్పుడు కనీసం పాలస్తీనా విమోచన సంస్థ పైఖరిలో చాలవరకు మార్పు వచ్చిన సూచన కనిపిస్తున్నది. ఇదే నిజమైతే పశ్చిమాసియా సమస్య కనీసం సగమైనా పరిష్కారమైనట్టే.

పాలస్తీనా విమోచన సంస్థ ఇంతవరకు ఇజ్రాయెల్ అస్తిత్వాన్ని గుర్తించలేదు. ఇజ్రాయెల్ అక్రమంగా ఏర్పడిన దేశమని, దాన్ని రద్దు చేసి, మరి కొన్ని భూభాగాలను కూడా కలుపుకుని పాలస్తీనా రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వాదిస్తున్నది.

ఇది గొంతెమ్మ కోర్కె అని అరబ్ రాజ్యాల వారికి తెలుసు. నిజానికి వారు ఇజ్రాయెల్‌తో ఏటో విధంగా రాజీపడడమే మంచిదని భావిస్తున్నారు కూడా. అయినా, పాలస్తీనా కాందిశీకులను వారు పూర్తిగా కాదనలేక పోతున్నారు.

అయితే, తమ దేశం నామరూపాలు లేకుండా పాలస్తీనాలో కలిసి పోవడానికి ఇజ్రాయెలీలు అంగీకరించే ప్రశ్నేలేదు. అసలు పాలస్తీనా విమోచన సంస్థను గుర్తించడానికి, దానితో కలిసి జెనీవా సమావేశంలో పాల్గొనడానికి కూడా ఇజ్రాయెల్ ఇష్టపడడంలేదు. సమస్య ప్రతిష్టంభనలో పడడానికి, జెనీవా సమావేశం ఇంత వరకు తిరిగి జరగక పోవడానికి ఇదొక కారణం.

ఇప్పుడు పాలస్తీనా విమోచన సంస్థ పైఖరిలో కొద్దిమార్పు వచ్చినట్టు ఇటీవల అరబ్ దేశాలలోను, ఇజ్రాయెల్‌లోను వర్ణించిన వార్డీమ్ మొన్న కయిరోలో పెల్లడించారు. జోర్డాన్ నది పశ్చిమ ప్రాంతంలోను, గాజా ప్రాంతంలోను కలిపి "మినీ—పాలస్తీనా" రాజ్యం ఏర్పాటుకు పాలస్తీనా విమోచన సంస్థ నాయకుడు అరాఫత్ అంగీకరించే సూచన కలదని వార్డీమ్ తెలియజేశారు.

ఇటువంటి "మినీ—పాలస్తీనా" ఏర్పాటుతో సరిపెట్టుకొనడానికి, ఇజ్రాయెల్‌తో సహజీవనం చేయడానికి పాలస్తీనా కాందిశీకులు అంగీకరించే పక్షంలో తక్కిన అరబ్ రాజ్యాలు ఇందుకు అభ్యంతర పెట్టవలసిన అగత్యంలేదు. అయితే, ఈ పరిణామంపట్ల ఇజ్రాయెల్ ఎట్టి పైఖరిని అవలంబిస్తుందన్నదే ప్రశ్న.

ఇజ్రాయెల్ ఇప్పటివరకు పశ్చిమాసియా సమస్యలో చాలా తీవ్రపైఖరిని అవలంబిస్తున్నది. పాలస్తీనా విమోచన సంస్థను అదిగుర్తించలేదు. అది ఒక పార్టీగా పాల్గొనే సమావేశానికి హాజరుకావడానికి కూడా నిరాకరిస్తున్నది. ఇంతేకాదు. తాను ఆక్రమించిన అరబ్ భూభాగాలను పూర్తిగా విడిచిపెట్టడానికి కూడా అది సమ్మతించడం లేదు.

ఈ మొండి పైఖరినే ఇజ్రాయెల్ కొనసాగించే పక్షంలో పశ్చిమాసియా సమస్యకు శాంతియుత పరిష్కారం మరిలేనట్టే. ఇజ్రాయెల్ తన ఈ మొండి పైఖరిని విడనాడని పక్షంలో దానిపట్ల అమెరికాతో సహా ప్రపంచంలో ఏ దేశానికి సానుభూతి వుండబోదు.

ఇప్పుడు పాలస్తీనా కాందిశీకుల సంస్థ పైఖరిలోను, అరబ్ దేశాల పైఖరిలోను కొంతమార్పు వచ్చినందున ఇజ్రాయెల్ కూడా ఇందుకు తగినట్టుగా తన మొండి పైఖరిని సడలించుకోవలసి వున్నది. తన సమగ్రత పరిరక్షణకు ఐక్యరాజ్య సమితి నుంచి హామీలను పొంది, పాలస్తీనా దేశం ఏర్పాటుకు, దానితో సహజీవనానికి, అరబ్ భూభాగాల నుంచి నిష్క్రమణకు అంగీకరించడం అవసరం. కనీసం ఈ విషయాలపై చర్చలకు జెనీవా సమావేశానికి హాజరు కావడానికైనా అది అంగీకరించక పోతే పశ్చిమాసియా ప్రతిష్టంభనకు పరిష్కారం లేదనే చెప్పాలి.

*** నీతి సత్యాలు ***

సుఖంగా వుండే కుటుంబాలన్నీ ఒక విధంగానే వుంటాయి. కష్టాలుపడే కుటుంబాల కష్టాలు మాత్రం రకరకాలు.

—టాల్‌స్టాయ్ (అన్నా కెరినినా)

నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగి బర్తరఫ్ అసమంజసమని తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14— హక్కర్ నగరిలోని నిజామ్ షుగర్ ఫ్యాక్టరీలో చక్కెర గిడ్డంగి సహాయోద్యోగి శ్రీ ఇస్తేకర్ అహ్మద్‌ను ఆ ఫ్యాక్టరీ అధికారులు ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేయడం సమర్థనీయం కాదని హైదరాబాద్ కార్మిక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ జి. సదాశివరెడ్డి తీర్పు చెప్పారు. బర్తరఫ్ చేసిన తేదీ నుంచి వేతనం ఇచ్చి, సర్వీసుకు భంగం లేకుండా ఆయనను ఉద్యోగంలోకి తీసుకొనవలెనని కూడా తీర్పులో వున్నది.

చక్కెర గిడ్డంగుల అధికారిగా తన అధీనంలోని చక్కెరను లారీలోకి ఎక్కించే నిమిత్తం ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను లంచం అడిగి స్వీకరించాడన్నది ఆ ఫ్యాక్టరీ యజమానులు శ్రీ ఇస్తేకర్ అహ్మద్ మీద చేసిన ప్రధాన ఆరోపణ.

పాతికలందడు ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఏకోన్నత విధంగా విధేయుడే అయిన కారణాన యాజమాన్యం దాఖలుచేసిన సాక్ష్యాలు నమ్మదగినవి కావని, వాటిని జాగ్రత్తగా పరిశీలించగా తనకు తెలిసినంత న్యాయమూర్తి తీర్పులో వివరించారు.

ఫరీదాబాద్‌లో కాంగ్రెస్ ప్రజాస్వామ్య అభ్యర్థి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— హర్యానాలోని ఫరీదాబాద్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ కుర్షీద్ అహ్మద్ లోకసభకు పోటీచేస్తారు.

వయోజన ఓటింగ్ హక్కు: దాని పూర్వాపరాలు

వయోజన ఓటింగ్ విధానాన్ని ఇండియా అమలు జరిపింది. 21 సంవత్సరాలకు తక్కువకాని వయస్సుకల వారందరికి—దేశంలో నివసించక పోవడం, మనస్థిమితం లేకపోవడం, నేరం చేయడం, అవినీతికి లోనుకావడం వంటి అనర్హతలు ఉంటే తప్ప—రాజ్యాంగంలోని 326వ అధికరణం సమానవకాశాలను కల్పిస్తున్నది. కులం, మతం, లింగ భేదాల ప్రాతిపదికలపై ఓటింగ్ హక్కు విషయంలో ఎటువంటి అనర్హత వుండదు. అక్షరాస్యత, సమ్మతి చెల్లింపు, ఆస్తి మొదలైన వాటి ప్రాతిపదికలపై కూడా పౌరుల మధ్య ఎటువంటి వివక్షత లేదు.

ఎన్నికల కమిషన్ పేర్కొన్నట్టు, ఈ వయోజన ఓటింగు హక్కును కల్పించడం మన రాజ్యాంగ నిర్మాతలకు ప్రజలపట్ల కల అచంచల విశ్వాసాన్ని వ్యక్తంచేస్తున్నది. వారి సాధారణ పరిజ్ఞానం, యుక్తాయుక్త వివక్షణా శక్తులపై కూడా రాజ్యాంగ నిర్మాతలు విశ్వాసం వుంచిన ఫలితంగానే ఈ హక్కు సమకూరింది. 1957, 1962, 1967, 1971 లలో జరిగిన సాధారణ ఎన్నికలన్నింటికి వయోజన ప్రాతిపదికపైననే ఓటర్ల నమోదు జరిగింది. 1977 ఎన్నికల విషయంలో కూడా ఇదే ప్రాతిపదికను పాటించడం జరుగుతున్నది. మొదటి సాధారణ ఎన్నికలలో ఓటింగ్ హక్కు కలిగిన వారి సంఖ్య 17.30 కోట్లు. రెండవ సాధారణ ఎన్నికలలో ఈ సంఖ్య 19.30 కోట్లకు, మూడవ సాధారణ ఎన్నికలలో 21.60 కోట్లకు, నాలుగవ సాధారణ ఎన్నికలలో 27.10 కోట్లకు పెరిగింది. వచ్చే మార్చిలో జరిగే ఎన్నికలకు ఓటింగ్ అర్హత గలవారి సంఖ్య 32.00 కోట్లు.

వయోజన ఓటింగ్ హక్కు ఆవశ్యకత

ఎన్నికలద్వారా ప్రభుత్వ స్వరూప, స్వభావాలను నిర్ణయించే హక్కు ప్రజలకు వుండడం అన్నది ప్రజాస్వామ్య వ్యవస్థ మౌలిక లక్షణాలలో ప్రధానమైనది. ఓటింగ్ హక్కు ప్రతి వ్యక్తికి జన్మతః సంక్రమిస్తుందని 18వ శతాబ్దపు మేధావులు భావించడం జరిగింది. అందువల్ల యుక్త వయస్సు రాగానే ఈ హక్కు స్త్రీ, పురుష వివక్షణ లేకుండా అందరికి సంక్రమించాలని కూడా వారు ఉద్ఘోషించారు. పైగా ప్రజాస్వామ్యం సమానత్వ సిద్ధాంతంపై ఆధారపడినందున, వయోజనులైన వ్యక్తులందరికి ఓటింగ్ హక్కు వుండడం దాని సహజ లక్షణం.

అయితే, ఈ వయోజన ఓటింగ్ సూత్రాన్ని వ్యతిరేకించినవారు కూడా లేకపోలేదు. ఈ పద్ధతి వల్ల ఓటర్ల సంఖ్య కోట్లలో వుంటుందని, వీరందరి పేర్లను సమోదు చేయడం, పోలింగ్ ఏర్పాట్లు చేయడం బృహత్తర సమస్యగాలదని వీరి మొదటి అభ్యంతరం. ఇది పరిపాలనా యంత్రాంగం తట్టుకొనడానికి వీలుకానంత పెద్దభారమన్నది వారి వాదన. ఓటర్లలో అత్యధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులు కావడంవల్ల ఈ విధానం హాస్యాస్పదంగా పరిణమిస్తుందని, నిరక్షరాస్యులు కూడా తమ ఓట్లను తెలివితేటలతో, రహస్యంగా వినియోగించే పద్ధతిని కనుగొనడం అవసరమని వాదించినవారు కూడా వున్నారు.

అయితే, ఇటువంటి శంకలు లేవనెత్తినవారంతా పొరబడ్డారని మన అనుభవం నిరూపించింది. మొదటి సాధారణ ఎన్నికలను గురించి ఎన్నికల కమిషన్ తన నివేదికలో వ్యక్తంచేసిన ఈ అభిప్రాయం గమనార్హమైంది. "వయోజన ఓటింగ్ విధానం ప్రశంసనీయంగా విజయం పొందింది. నిరక్షరాస్యులైన ప్రజలకు రాజకీయ పరిజ్ఞానం కలిగించడంలో ఈ విధానం ప్రబలమైన అంశంగా వినియోగపడింది"

ప్రాచీన కాలంలో వయోజన ఓటింగ్ విధానం

ఈ వయోజన ఓటింగు విధానం మన దేశానికి కొత్తకాదు ప్రాచీన కాలం నుంచి ఈ పద్ధతి మన దేశంలో అనుసరణలో వుంది. అయితే విదేశీయుల పాలన కాలంలోనే దీనికి విఘాతం కలిగింది. ప్రాచీన కాలంలో భారతదేశంలో రిపబ్లిక్ పాలనలు, వ్యవస్థలు వున్నట్టు బౌద్ధ సాహిత్యంలో ప్రస్తావనలు వున్నాయి. క్రీస్తుకు పూర్వం నాలుగవ శతాబ్దంలో "క్షుద్రక్—మల్లసంఘ" అనే రిపబ్లికన్ వ్యవస్థ నడిరవల్లినట్టు తెలుస్తున్నది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు లభ్యం కాకపోయినా, ఈ సమాజంలోని కొన్ని రిపబ్లిక్‌లలో యుక్తవయస్సు వచ్చిన ప్రతి పురుషునికి ఓటింగు హక్కు, దానితోపాటు ప్రజాసమస్యలను పరిశీలించి, నిర్ణయాలు చేసే అసెంబ్లీకి హాజరయ్యే హక్కు వున్నట్టు దాఖలాలు వున్నాయి. అయితే జనాభా పెరుగుదల కారణంగా వివిధ రూపాలలో ప్రాతినిధ్య ప్రభుత్వాలు అవతరించాయి. హైందవ రాజనీతిశాస్త్రంలో ఎన్నికలు, జనవాక్య సేకరణ, ఓటింగ్, బ్యాలట్ పత్రాలు, మొదలైన వాటిని గురించిన ప్రస్తావనలు కనిపిస్తాయి.

ఆ తరువాత కాలంలో గ్రామీణ సమాజాలను ప్రజాస్వామ్య పద్ధతులపై నిర్వహించడం జరిగేది. ఈ గ్రామీణ ప్రాతినిధ్య సంస్థలు పంచాయతీలుగా ప్రఖ్యాతి చెందాయి. గ్రామీణ ప్రాంతాలలో సామాజిక జీవనాన్ని తీర్చిదిద్దడంలో ఇవి ప్రముఖ పాత్ర వహించాయి.

ఆ తరువాత పాశ్చాత్యులు విప్లవిల్ల కాలంలో కూడా ఈ పంచాయతీల పద్ధతి కొనసాగింది. విదేశీయులు తాము జయించిన ప్రాంతాలలోని సామాజిక, పాలనా వ్యవస్థల జోలికి పోకుండా వాటిని కొనసాగనిచ్చారు. ముస్లింల పాలనా కాలంలో కూడా వాణిజ్య సంఘాల వ్యవహారాలను, గ్రామాల వ్యవహారాలను ప్రతినిధుల సభలే నిర్వహించేవి.

పరపాలన తెచ్చిన పరిణామం

అయితే దేశంలో బ్రిటిషుపాలన ఏర్పడడంతో దీనిలో ఒక మౌలికమైన మార్పు వచ్చింది. రెవిన్యూ, న్యాయపాలనా విషయాలలో కేంద్రీకృత పద్ధతిని ప్రవేశపెట్టడం, గ్రామాలతో సంబంధం లేకుండా, ఎక్కడి నుంచో ఈ వ్యవహారాలను నిర్వహించడం ప్రారంభమైంది. బ్రిటిష్ పాలన చివరి కాలంలో కేంద్ర శాసనసభకు, రాష్ట్రశాసన సభలకు కూడా ఒకే రకమైన ఎన్నికలు జరగడం ప్రారంభమైంది. 1935 వ సంవత్సరపు "గవర్నమెంట్ ఆఫ్ ఇండియా" చట్టం క్రింద జరిగిన ఈ ఎన్నికలలో వయోజన ఓటింగ్ పద్ధతిని ఆమోదించడం జరగలేదు.

పూర్వపు "ఎ" తరగతి రాష్ట్రాలలో ఆయా వ్యక్తులు చెల్లించే పన్ను, వారి ఆస్తి, అక్షరాస్యత, కులం వంటి అంశాల ప్రాతిపదికపై ఓటింగ్ హక్కు కల్పించడం జరిగింది. కేంద్ర శాసనసభ ఓటర్లకు ఒక రకం ప్రమాణాలు, రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు మరొక రకం ప్రమాణాలు నిర్ణయించడం జరిగింది. ఈ ప్రమాణాల విషయంలో రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య వ్యత్యాసం వుండేది. ఈ అంశం ఫలితంగా వయోజనులలో అతి తక్కువ శాతంమందికి మాత్రమే ఈ హక్కు లభించేది.

ఇక ఆనాటి సంస్థానాలలో ఓటింగ్ హక్కు పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుండేది. అయితే తిరువాన్కూర్‌లో మాత్రం 1910 లోనే వయోజన ఓటింగు విధానాన్ని అమలుపరించడం గమనార్హమైన విషయం.

అభివృద్ధి చెందిన దేశాలలో పరిస్థితి

పాశ్చాత్య దేశాలలో కూడా ప్రజలు కొంత పోరాటాన్ని సాగించిన తర్వాతనే ఈ హక్కును పొందుచుకో గలిగారు. ఇంగ్లండులో ఈ పోరాటం 1832లో ప్రారంభమై 1928 లో సమాప్తమైంది. అమెరికాలో 1920 వరకు స్త్రీలకు ఓటింగ్ హక్కు లభించలేదు. ఫ్రాన్స్‌లో పురుషులకు 1875లోను, స్త్రీలకు 1944లోను వయోజన ఓటింగ్ పద్ధతి అమలులోకి వచ్చింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం స్వాతంత్ర్యాన్ని పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలలో మాత్రం ఉద్యమాలు, పోరాటాలు అవసరం లేకుండా ఈ వయోజన ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది.

మన దేశంలో కూడా స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే వయోజన ఓటింగ్ హక్కును ప్రజలకు కల్పించడం జరిగింది.

1977 ఫిబ్రవరి 15 మంగళవారం	1977 ఫిబ్రవరి 16 బుధవారం
శ్రీ సలవాను సంవత్సర మాఘ బ॥ ద్వాదశి: సా॥ 12-50 పూర్వాషాఢ: సా॥ 12-19 వర్జ్యం: రా॥ 8-01 నుంచి 9-35 వరకు	శ్రీ సలవాను సంవత్సర మాఘ బ॥ త్రయోదశి: సా॥ 11-14 ఉత్తరాషాఢ: సా॥ 11-24 వర్జ్యం: సా॥ 2-46 నుంచి 4.21 వరకు

చిత్రసీమ

"ఖైదీ నెం. 77" ప్రారంభం

గత సంవత్సరం "దేవుడు చేసిన బొమ్మలు" వంటి వెరైటీ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించి పదుగురి చేత ప్రశంసలందుకున్న యువదర్శకుడు వీరమాత వేని హనుమాన్ ప్రసాద్ ఈసారి మరొక కొత్త తరహా వంచిధానంతో కూడిన "ఖైదీ నెం. 77" చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యం ఎంటర్ ప్రైజెస్ పతాకం క్రింద శ్రీ సత్యనారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇటీవల అరుణాచలం

"ఖైదీ నెం. 77" ప్రారంభోత్సవంలో మురళీమోహన్‌పై క్లాప్‌చేస్తున్న దర్శకుడు దాసరి

స్టూడియోలో ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు క్లాప్‌చేయగా—తొలిషాట్ హీరో మురళీ మోహన్‌పై చిత్రీకరింపబడింది.

"ఈ చిత్రం థీమ్‌లో వెరైటీ వుంది. సందేశం వుంది. ఇవాళ న్యాయ స్థానాలలో చట్టం విధించే శిక్ష మనిషికే గాని, మనిషిలోని మనసుకు కాదు. మనసుకు శిక్ష విధించి, దాన్ని మార్చగలిగిన వాడు మనిషిలో మార్పు వస్తుంది. చైతన్యవంతుడు కాగలుగుతాడు" అన్నారు దర్శకుడు హనుమాన్ ప్రసాద్ 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటిస్తూ. మురళీ మోహన్, దీన నాయకానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, ఈశ్వరరావు, సారధి, కె. విజయ ఇతర ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. సంధ్యాల (మాటలు), సత్యం (సంగీతం), కె. యస్. మణి (ఛాయాగ్రహణం) ఈ చిత్రానికి తెరవెనుక కళాకారులు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

రాజధాని లేఖ

ఏనోట విన్నా ఎన్నికల ముచ్చట్లే :

ఇప్పుడు ఏ ఇద్దరు ఎదురు పడినప్పటికి కుశల ప్రశ్నలు కాక, ఎన్నికల కబుర్లే వినవస్తున్నాయి. "ఎలా వుందంటారు? వలానా వ్యక్తి నిలబడుతాడుగదా? అంటూ రెండెళ్ళనాలేని అవకాశం వచ్చేసరికి అంతా ఎన్నికల మయం అయింది.

ఏమిటా ఈ కబుర్లన్నీ చెప్పేవారిలో పోలింగ్ బూత్‌కు వెళ్ళి ఓటు వేసేవారు ఎందరు? అని కొంత మంది పెదవి విరుస్తున్నారు. మధ్యతరగతివాడు, ముఖ్యంగా వుద్యోగులు నెలవు పాడుచేసుకోవడం దేవి కని పేకాట ఆడుకుంటూ, హాయిగా గడిపేస్తారని మరి కొంతమంది అనుకుంటున్నారు. "ఎవరు అధికారంలోకి వచ్చినా మనకు వరగబెట్టేదేమీ వుండ"దని మరికొందరు ఎన్నికలవల్ల తమ ఆసక్తిని కనబరుస్తున్నారు. ఇలా భిన్న రీతులలో, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అన్ని స్థాయిలలో ఎన్నికల సంభాషణ సాగిపోతున్నది. ఈనెల రోజులు ఈ మాటలు, ఈ వ్యాఖ్యలు తప్పవు.

ఇక పార్టీ నాయకులు, అభ్యర్థులు, ప్రచారకులు స్వపక్ష స్తుతి, పర పక్ష నింద చేయకమానరు. వీటిలో మోతాదు లేదా, మాటలలో స్థాయి లేదం వుండవచ్చు నేమో కాని సారాంశం మాత్రం అదే. ఇక వదంతుల సంగతి సరేసరి. "ఉత్తరాదిలో ఈసారి కాంగ్రెస్‌కు డిపాజిట్లు దక్కవట" అని ఒకాయన వ్యయంగా పర్యే చేసినంత నమ్మకంగా చెబుతాడు. "ప్రతిపక్షాల స్వోత్కర్ష ఎప్పుడూ వుండేదే. చివరకు ఫలితాలు ఎప్పుడూ వచ్చినట్టే వస్తాయి" అంటాడు మరొక వ్యక్తి.

ఎన్నికలు సక్రమంగా జరిగితే జనతా పార్టీకి కనీసం వంద సీట్లు ఖాయం అని ఒకరు జోస్యం చెబితే, అధికారంలోకి వచ్చినా ఆశ్చర్యం లేదంటాడు మరొక 'కలం' జీవి.

"అబ్బే లాభం లేదండీ! ప్రతిపక్షాలు కొన్నిసీట్లు గెలుచుకొని పార్లమెంటులో గట్టి 'అప్పొజిషన్'గా వుండడానికి అర్హమైనవేకాని, ఈ ప్రతిపక్షాల వారికే అధికారం వస్తే కాసులు దింపిన విస్తరే అనుకోండి," అని మరొక నోటిమంచి జోస్యం వ్యాఖ్య వినిపిస్తుంది.

"మీరు లక్ష చెప్పండి, సమయస్ఫూర్తితో వ్యవహరించడం ప్రధానికి చెన్నతో పెట్టిన విద్య. కాంగ్రెసు ఓడిపోవడానికి ఆమె ఎన్నికలు పెట్టిందంటారా? అది కలలోమాట. వీళ్ళను ఇలా అరవనిచ్చి చివరలో రెండు ప్రకటనలు చేసిందంటే సరి. ఏముందండీ మనదంతా గొర్రె మనస్తత్వంకదా! సీట్లన్నీ ఆమెకే యేస్తాడు" అంటూ ఎన్నికలపైన, ప్రజలపైన బొత్తిగా నమ్మకం లేని నిత్యశంకితుడు నిరాశావాదం వినిపిస్తాడు.

ఈ విధమైన వ్యాఖ్యానాలకు, వాద ప్రతివాదాలకు, సంభాషణలకు అంతూ పొంతూ వుండదు. ఈ విధమైన యదేచ్ఛా వ్యాఖ్యానాలు వినవద్దని చాటింపూవుండదు. గాలి కబుర్లు పోగుచేసి మాట్లాడడం చాలా మందికి అలవాటు.

ఒక చోట మాత్రం ఒకరుమ గట్టిగా అరుస్తూ, మరొకరికి తీ విధంగా ఉచిత సలహా చెబుతున్నారు.

"ఏముందిః సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో సీటు దొరకకపోతే, జనతాలో ప్రయత్నించండి".

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి,
హైదరాబాద్

శ్రీ అహ్మద్ భౌతిక కాయం అంతిమ దర్శనానికి ఏడు కిలోమీటర్ల పొడవున చేరిన జనసమూహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మదు అంతిమయాత్ర సందర్భంగా నిన్న రాష్ట్రపతి భవన్ నుంచి జుమ్మా మసీదు వరకుగల ఏడు కిలోమీటర్ల మార్గం పొడవునా ఇరువైపుల శ్రీ అహ్మద్‌కు తమ శ్రద్ధాంజలి ఘటించడానికి వచ్చిన జనసందోహంతో క్రిక్కిరిసి పోయింది.

శ్రీ అహ్మద్ భౌతిక కాయాన్ని వుంచిన పాయుధ శకటం ఆ మార్గం గుండా పోతున్నప్పుడు విజయ్ చౌక్, రాజ్‌పథ్, జనపథ్ కన్నాట్ ప్లేస్, మిగిలిన మార్గం పొడవునా జన సమూహంతో నిండి వున్నట్టు కనిపించిందని ఆ ఊరేగింపును హెలికాప్టర్‌లో వుండి తిలకించిన సమాచార పిలేకరి తెలియజేశారు.

ఆ హెలికాప్టర్ పాలం విమాన శ్రయంనిండిన జనసమూహం కన్పించింది. మంచి, అంతిమ యాత్ర ప్రారంభానికి కొద్దిగా ముందుగా రాష్ట్రపతి భవనం వైపుకు వెళ్ళినప్పుడు. తమ ప్రియతమ నాయకునికి తుది వీడ్కోలు చెప్పడానికి వేలాది ప్రజలు, వాహనాలు ఆ మార్గం వైపు వెళ్ళడం కనిపించిందని తెలియజేశారు.

రాష్ట్రపతి భవన్ ఆవరణలోని ప్రసిద్ధి చెందిన మొగల్ గార్డెన్స్, దాని ప్రక్కనే వున్న గోల్డ్‌కోర్స్—అక్కడే శ్రీ అహ్మద్ తరచుగా ఆటలు ఆడుతూ వుండేవారు. నిర్మానుష్యంగా కనిపించాయి.

రెయినా కొండవాలునుంచి శ్రీఅహ్మద్ భౌతికకాయం వుంచిన పాయుధ శకటం క్రిందికి వచ్చి, రాజ్‌పథ్ మార్గం గుండా ముందుకు సాగిపోతున్నప్పుడు, క్రమశిక్షణతో దాదాపు చలన రహితంగా నిలబడి వున్న సైనికులు, వారి కవాతు బృందం, సైనికాధికారులు, ఆయుధ దళాలు, ఇతర సిబ్బంది, ఆ మార్గం పొడవునా వున్న భవనాల బాల్కనీలు, ఇళ్ళ కప్పులు జనం అక్రమించుకున్నారు.

పోప్‌పాల్ సంతాపం

అరబ్ పోప్‌పాల్ బాటికన్ సిటీనుంచి జేగం అలీఅహ్మద్‌కు నిన్న పంపించిన సందేశంలో, శ్రీ అహ్మద్ మృతివల్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, ఆయనకు తమ సానుభూతిని తెలియజేశారు.

జోర్డాన్ యువరాజు శ్రద్ధాంజలి

జోర్డాన్ యువరాజు ఎల్‌హసన్‌బిన్ తలాల్ జేగం అలీఅహ్మద్‌కు పంపించిన సందేశంలో శ్రీ అహ్మద్ మరణం వల్ల తమ గాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మృతి వల్ల భారత దేశానికి, జోర్డాన్‌కు, వాస్తవ మిత్రుడిగా భావించే జోర్డాన్ ప్రజలకు తీవ్రనష్టమని ఆ సందేశంలో పేర్కొన్నారు.

జోర్డాన్‌రాజు, థాయిలెండ్ నార్వే దేశాల రాజులు, కెనడా, న్యూజిలెండ్, ఐరిష్ గవర్నర్స్, జనరల్, ఈజిప్టు, పాకిస్తాన్, టర్కీ, ఇటలీ, పశ్చిమ జర్మనీ, ఆస్ట్రియా, ఇండోనీసియా అధ్యక్షులతో సహా పెక్కు దేశాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి సంతాపసందేశాలు అందాయి.

వరిమళ్ళలో జింకు లోపం

వరి పైరుకు జింకు లోపం రాకుండా వుండాలంటే, నారు నాటే ముందు దమ్ములో జింకు నల్లేటను వేయాలి. జింకు లోపం వున్న భూములలో జింకునల్లేటను దమ్ములో వేయకపోయినా, లేదా తక్కువగా వేసి నాటినా పైరుపై జింకు లోపం ప్రభావం ఎక్కువగా వుండే అవకాశం వుంది.

ఇటువంటిచోట్ల జింకునల్లేటు ద్రావణాన్ని తయారుచేసి, పైరుమీద చల్లి, తమ

పాడిపంటలు

లోపాన్ని సరిదిద్దుకోవాలి. అయిదు వందల గ్రాముల జింకు నల్లేటును సుమారు రెండు వందల లీటర్ల నీటిలో కలిపి, ద్రావణాన్ని తయారుచేసి ఎకరం విస్తీర్ణంలోని పైరు మీద చల్లాలి. ఒక హెక్టారు పొలానికి రెండు కిలోగ్రాముల జింకు నల్లేటును, అయిదు వందల గ్రాముల సున్నాన్ని, అయిదు వందల లీటర్ల నీటిలో కలిపి, ద్రావణాన్ని తయారుచేసి పైరుమీద చల్లాలి. సున్నం కలిపి చల్లడంవల్ల ఆకులు దెబ్బతినకుండా వుంటాయి. జింకులోపం లక్షణాలు కనిపించే చోట్ల మందునీరు బాగా ఎదేటట్టు చల్లాలి. అవసరాన్ని బట్టి తరువాత ఎనిమిది, పది రోజులకు మళ్ళీ ఈ ద్రావణాన్ని తట్టడం మంచిది. జింకు లోపం వల్ల పైరు దెబ్బతినకుండా వుండాలంటే, ఈ లోపాన్ని గమనించిన చోట్ల ఎంత మందుగా వీలైతే అంత మందుగా దీనిని పరిష్కరించాలి.

గోధుమ

గోధుమ పైరు వేసి 75.80 రోజులైన చోట్ల ఇప్పుడు పైరుకు అరుదు సారిగా నీరు కట్టాలి. పైరు ఇప్పుడు గింజ గట్టి పడే దశలో వుంటుంది. కనుక ఈ దశలో ఒక సారి నీరు కట్టితే ఎక్కువ వంట దిగుబడి రావడానికి అవకాశం ఏర్పడుతుంది.

మిరప పైరుకు ఆకుమచ్చ తెగులు

ఖమ్మం జిల్లాలో కొన్ని చోట్ల మిరప పైరుకు బాక్టీరియా, ఆకుమచ్చ తెగులు సోకినట్టు తెలుస్తున్నది. ఈ తెగులు సోకిన చోట్ల నివారణకు అగ్రిమసాన్ మందును ఒక గ్రాముకు 4.5 లీటర్ల నీరు కలిపి, పైరు మీద చల్లాలి. పైరు పెరుగుదలనుబట్టి 60 నుంచి 80 గ్రాముల మందు అవసరమవుతుంది. లేదా సోబోసైక్లిన్ అనే మందు ఒక గ్రాము, 45 లీటర్ల నీటిలో కలిపి పైరుమీద చల్లాలి. ఎకరానికి అరు నుంచి ఎనిమిది గ్రాముల మందు అవసరమవుతుంది.

శ్రీ జయప్రకాశ్ సమర్థన పొందిన జనతాపార్టీ అభ్యర్థులకే మద్దతు

బీహార్ ఛాత్ర పరిషత్, సర్వోదయ మండల్‌ల ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 14 — బీహార్‌లో పోటీచేసే జనతా పార్టీ అభ్యర్థులలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆశీర్వాదం వున్నవారినే తాము బలపర్చగలమని బీహార్‌లోని పాట్నా, ఆగ్రా, భాగల్‌పూర్, నలందా, దనన్‌బాద్ జిల్లాల ఛాత్ర సంఘర్ష సమితి విభాగాలు నిన్న స్పష్టం చేశాయి.

బీహార్ రాష్ట్ర సర్వోదయ కమిషన్ నిన్న ఒక ప్రకటన చేస్తూ ప్రజాస్వామ్యం, సమానత్వం విశ్వాసితీలకు వ్యతిరేకులైన అభ్యర్థులందరికి తాము ప్రతిఘటించగలమని పేర్కొన్నది. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సిద్ధాంతాలను బలపర్చే అభ్యర్థులనే తాము బలపర్చగలమని ఈ మండలి పేర్కొన్నది.

లోకసభ ఎన్నికలలో జనతాపార్టీకి మెజారిటి

సుబ్రహ్మణ్యస్వామి విశ్వాసం

మద్రాసు, ఫిబ్రవరి 14— ఎన్నికలు న్యాయంగా జరిగినట్లయితే లోకసభ ఎన్నికలలో తమ పార్టీ మెజారిటిని సాధించగలదని జనతా పార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి నిన్నరాత్రి ఇక్కడ విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

జనతాపార్టీ కేవలం ఒక మిత్రమండలి కాదనీ, ఇప్పుడు ఒకే పార్టీగా ఏర్పడేస్తున్నదని ఆయన స్పష్టంచేశారు. కొన్ని నాంకేతిక కారణాలచేత జనతా పార్టీలోని వివిధ రాజకీయ పార్టీలు విలీనం కాలేదని ఆయన చెబుతూ, జనతాపార్టీ ఏర్పాటు చేసే ప్రభుత

సకల అధికార లాంఛనాలతో శ్రీ అహ్మద్ భౌతికకాయం ఖననం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — భారతదేశ అయిదవ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ భౌతికకాయాన్ని నేటి సాయంత్రం పార్లమెంట్ కుడ్యద్వారంలో నేటి సాయంత్రం వకల విధిలాంఛనాలతో సమాధిచేశారు. ముస్లిం మత శాస్త్రవిధులనుగా సమాధిలోని ఆయన వదనం మక్కాకు అభిముఖంగా వున్నది.

సున్నీవర్గ పద్ధతి ప్రకారాలకు అనుగుణం అంత్యక్రియలు జరిగాయి.

శ్రీ అహ్మద్ ఇద్దరు పుత్రులు. ఆయన అత్యమీపంగా ప్రేమించిన సోదరుడు ప్రజాధికం. జాతి నాయకులు. తన పర్యవైన్యాదిపత్యంకింద వున్న సైనిక బలాల నిచ్చారు. 27 విదేశాల ప్రభుత్వాల ప్రతినిధులు ప్రగాఢమైన విషాదంతో ఆయనకు తుది వీడ్కోలు చెప్పారు.

వేచిచట్టు నీడలోవున్న శ్రీ అహ్మద్ సమాధి. ఆయన రాజ్యాదిపత్యత్వాన అప్రతిహతమైన జాతీయ నిర్మాణ సంస్థగా ఆవిర్భవించిన పార్లమెంటుద్వారానికి రక్షగా నిలిచివుంటుంది.

21 శతమ్నులు జాతి తుది నివాళిగా గర్జిస్తుండగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, అస్సామ్ నాయకుడుగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్రపతిగా, నాలుగు దశాబ్దాలుగా సేవచేసిన మహత్తర భారతీయవాదిని జాతి తుది వీడ్కోలిచ్చింది.

వాద్య బృందాలు సంతాప గీతాలను, ఇహలోకయాత్ర చాలించిన ఆ మహనీయుని ఆత్మ పరలోకంలో మేల్కాంచిన దని సూచించే గీతాన్ని ఆలాపిస్తుండగా పార్లమెంటు హాలులో వృక్షపుష్పాదులు వాడాడుతున్న పొద్దులో సువర్ణమైనాయి.

"తృప్తిపైనికుడు దరిదాపుల్లోకి మృత్యువు రాదు" అనే దిలోకోక్తి. భారత పాయుధ బలాల సర్వసేనానిగా ఆయన జాతికి ప్రతిపాదించారు.

ముస్లింలకు పుణ్యదినమైన శుక్రవారం నాడు శ్రీ అహ్మద్ తీవ్రమైన గుండెపోటు వల్ల మరణించారు.

ఆయన భౌతికకాయం అంతిమయాత్ర జరిగిన ఏడు కిలోమీటర్ల మార్గంలో నాలుగు వేలమంది సైనికులు, శోక సంతప్త హృదయాలతో, సజల నయనాలతో లక్షలాది ప్రజలు మార్గానికిరువైపుల నిలిచారు.

ఎన్నో ఎండ్లుగా ప్రతిశుక్రవారం సమాజాలై ఆయన వెడుతూవచ్చిన, 350 ఏళ్ళ నాటి మసీదు వెనుకనే ఆయన సమాధి ఏర్పాటుచేశారు.

కీర్తిశేషులు శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ భౌతికకాయాన్ని నేటి సాయంత్రం 5-15 గంటలకు ఇక్కడ జామా మసీదులో, విషాద గీతాలను వాద్యబృందాలు ఆలాపిస్తుండగా, సకల అధికారలాంఛనాలతో అననంచేశారు.

విషాదగీతాన్ని ఆలాపించడానికి ముందు 21 సార్లు తుపాకులు ప్రేల్చి గౌరవ వందనం చేశారు.

అంతకుముందు రాష్ట్రపతి భౌతికకాయాన్ని వుంచిన సాయుధశకటం రాష్ట్రపతి భవన్ నుంచి మసీదుకు ఊరేగింపుగా వచ్చినపుడు పెద్దసంఖ్యలో ప్రజలు భవనాలపై నిలుచుని ప్రియతమ నాయకుని చూశారు.

ఊరేగింపు పై భాగాన హెలికాప్టర్ ఎగురుతూ సాగింది.

సాయుధ శకటం కన్నాట్ ప్లేస్ నుంచి వెళుతుండగా ఇక్కడి మార్గం ఇరు ప్రక్కల నిలుచుని వున్న సాయుధ దళాల వారు ఆయుధాలను తలక్రిందులుగా పట్టుకుని నిలుచున్నారు

ఊరేగింపు పార్లమెంట్ స్ట్రీట్‌లోనికి రాగానే వేలాది మంది ప్రజలు పుష్పగుచ్ఛాలతో జీపుల వెంబడి ఎగబెట్టారు.

ఖననంచేసే ప్రాంతానికి ఆరు కిలోమీటర్ దూరంలో వున్న ఎర్రకోట వద్ద ఊరేగింపు 3-45 గంటలకు చేరింది

ఊరేగింపు పార్లమెంట్ స్ట్రీట్‌కు చేరడానికి ముందే అక్కడి ఇళ్ళపైన కూడా లలో ప్రజలు పెద్దసంఖ్యలో చేరారు

ఎర్రకోట వద్ద వేలాదిమంది కాంగ్రెస్ సేవాదళ్ వలంటీర్లు నిలుచున్నారు

ఊరేగింపు పార్లమెంటు భవనం వద్దకు వచ్చినపుడు విషాదంతోకూడిన ప్రశాంత వాతావరణం ఏర్పడింది.

జనవరి 29 న రిపబ్లిక్ దినోత్సవం ముగింపు విన్యాసాల సందర్భంగా శ్రీ అహ్మద్‌కు విన్యాసాలను తిలకించడానికి విజయ్‌చౌక్ వద్దకు తీసుకువచ్చిన లక్షిక దళాలే నేడు ఆయన భౌతికకాయం వెంట కూడా వచ్చాయి.

భౌతికకాయం మసీదుకు చేరినపుడు సాయుధ దళాల సీనియర్ అధికారులు "అటెన్షన్"లో నిలిచారు. ఆతర్వాత జాతీయ గీతం ఆలాపించడం జరిగింది.

ఆలాపన గీతాలాపన అనంతరం త్రివిధ దళాధిపతులు, శ్రీ అహ్మద్ భౌతికకాయం "జనాజా" వుంచిన ఫ్లాట్ ఫారం వద్దకు చేరారు

తర్వాత రాష్ట్రపతి భౌతిక కాయాన్ని శవవాహనాలు సాయుధ శకటం నుంచి ఎత్తి, తెలిపి ఫ్లాట్ ఫారం పై వుంచారు.

ఖననం చేసే చోటికి రాష్ట్రపతి ఇద్దరు కుమారులను తీసుకు వెళ్ళారు.

తర్వాత శ్రీ అహ్మద్ భౌతిక కాయాన్ని సమాధి వద్దకు ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు. ఊరేగింపు వెనుక రాష్ట్రపతి అంగరక్షక దళానికి చెందిన 12 మంది సభ్యులుకూడా వున్నారు. ఆ తర్వాత త్రివిధ దళాధిపతులతో, ఉప దళాధిపతులతో సహా ప్రధాన శవ వాహకులు వెళ్ళారు.

మృతదేహాన్ని లెఫ్టినెంట్ జనరల్, అంతకు సమానమైన హోదాల కొమ్మిది మంది అధికారులు సమాధి వద్దకు తీసుకువెళ్ళారు. వారిలో అయిదుగురు నైనికులు. ఇద్దరు వైమానిక దళానికి. ఇద్దరు నౌకాదళానికి చెందినవారు.

రాష్ట్రపతి ఇద్దరు కుమారులు, సంతాపాలు తెలిపిన ముఖ్యులు శ్రీ అహ్మద్‌ను తుదిసారి వీక్షించిన అనంతరం అయనను సమాధిలో వుంచి, సమాధిపై ఆరు ఎర్రని పూదిరాళ్ళు అమర్చడం జరిగింది.

వారు ఇస్లాంలో వున్నట్టుగా చివరిసారి ఈ విధంగా ప్రార్థనలు చేశారు.

"దేవునివద్ద నుంచి వచ్చాము, దేవుని వద్దకు తిరిగి వెళ్ళుతున్నాము."

సమాధిపై రాళ్ళు పరచడానికి ముందు సంతాపాలు తెలిపేందుకు వచ్చినవారందరు సమాధిలో మట్టి జల్లారు.

భద్రాచలంలో అక్కా, చెల్లెళ్ళ పోటీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అశ్వారావుపేట, ఫిబ్రవరి 13 — భద్రాచలం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీచేస్తున్న మాజీ ఎం. పి. శ్రీమతి రాధాబాయిలో ఆమె సోదరి మాజీ ఎం.ఎల్.ఏ శ్రీమతి వాణీ రమణారావు జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ నియోజకవర్గంలో గిరిజనులు, తదితర నిమ్నజాతుల ఓట్లు అధికంగా వున్నాయి. ప్రభుత్వం వివిధ ఎత్తకాల ద్వారా ఈ ప్రాంతం గిరిజనుల అభివృద్ధికి విశేషకృషి జరిపిన కారణంగా ఓటర్లమొగ్గు కాంగ్రెస్ అభ్యర్థివైపు స్పష్టంగా కనిపిస్తున్నదని. తత్ఫలితంగా కాంగ్రెసు అభ్యర్థికి విజయం భాయమని పలువురు భావిస్తున్నారు.

గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — ఇక్కడి గాంధీభవన్‌లో ప్రారంభమయిన కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి ఎ.పి.సి.సి ప్రధాన కార్యదర్శి. శాసన సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి ఇన్‌ఛార్జిగా వుంటారు.

తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ఎన్నికల వ్యవహారాలను ఈ కార్యాలయం చూస్తుంది.

విజయవాడలో కాంగ్రెస్ ఎన్నికలకార్యాలయానికి ఎ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లిపాపన వీరరాఘవరావు ఇన్‌ఛార్జిగా వుంటారు. సర్కారు జిల్లాలకు చెందిన ఎన్నికల వ్యవహారాలను ఈకార్యాలయం చూస్తుంది.

ఏ.సి.సి ఏ అధ్యక్షుడు శ్రీ కాదేపల్లి మునలయ్య నే డిక్కడ నుంచి బయలుదేరి కాదేపల్లిగూడెం వెళ్ళారు. శ్రీ మునలయ్య ఇక్కడకు తిరిగివచ్చే లోపుగా కాదేపల్లి గూడెం, ఎలూరులలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

వచ్చే మాసంలో జరగనున్న లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరి విజయానికి కాంగ్రెసు వాదులంతా సమైక్యంగా కృషిచేయవలసిందిగా శ్రీ మునలయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

భారత ప్రభుత్వం ఆరోగ్యవంస్థల మాజీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ జస్వంతసింగ్ ఫిబ్రవరి 13 వ తేదీన తన 76 వ ఏట కాలధర్మం చెందినట్టు న్యూఢిల్లీ వార్త.

పూజారి నుంచి 1.21 కోట్ల విలువైన నగల స్వాధీనం

బొంబాయి, ఫిబ్రవరి 14 — ఆదాయం పన్ను అధికారులు ఒకవారం రోజులుగా దాడులు జరిపిన ఫలితంగా ఒక దేవాలయపు పూజారికి, నల్లధన నగల వర్తకులకు చెందిన గృహాల నుంచి దాదాపు 1.18 కోట్ల రూపాయల విలువగల నగల పత్రాలు, బంగారు, వెండినగలు, నగదు వగైరాలను స్వాధీనం చేసుకున్నారు

ఆ పూజారి ఇంటినుంచి 2.48 లక్షల రూపాయల రొక్కంతోపాటు 1.21 కోట్ల రూపాయల విలువగల పత్రాలు, పన్నులు అమర్చిన నగలు పట్టుకున్నట్టు నిన్న ఇక్కడి ఎగ్రికా విలేకరులకు రాజధానిలో అధికారులు చెప్పారు.

ఈ పూజారి నుంచి తెలుసుకొన్న సమాచారాన్ని బట్టి అవరణాలు కొనుగోలుచేసే నల్లధన వర్తకుల ఇళ్ళను కూడా సోదా చేయగా, 14 లక్షల రూపాయల విలువైన రెండువేల బంగారు, వెండి వస్తువులు 47 వేల రూపాయల నగదుకూడా దొరికినట్టు అధికారులు వెల్లడించారు.

రాష్ట్రంలో మిగిలిన 10 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

విజయవాడకు జి. మురహరి, చిత్తూరుకు రాజగోపాలనాయుడు, నల్గొండకు అబ్దుల్ లతీఫ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — ఆంధ్రప్రదేశ్‌లో మిగిలి... నియోజకవర్గాలకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం ఈ దిగువవారిని నిర్ణయించింది.

హైదరాబాద్: శ్రీ కె. ఎస్. నారాయణ. సికింద్రాబాద్: శ్రీ ఎం. ఎం. హాషిమ్, మెదక్: జి. మల్లికార్జున్, అనంతపురం: శ్రీ వి. పుల్లయ్య, కడప: శ్రీ కె. ఓబుల రెడ్డి. చిత్తూరు: శ్రీ రాజగోపాల్ నాయుడు, నల్లగొండ: శ్రీ అబ్దుల్ లతీఫ్. మిర్యాలగూడ: శ్రీ జి ఎస్. రెడ్డి. విజయవాడ: శ్రీ జి. మురహరి, హిందూపూర్: శ్రీ బయ్యపరెడ్డి.

కొత్తవారికి స్థానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — రాష్ట్రంలో మిగిలిన పది లోకసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను నేడు నిర్ణయించారు. మొదటి జాబితాలో రద్దయిన లోకసభ సభ్యులందరికి తిరిగి అభ్యర్థిత్వం లభించగా, ఈ రెండవ జాబితాలో కొత్తవారే ఎక్కువ మంది వున్నారు.

నేడు నిర్ణయించిన 10 మందిలో శ్రీ మల్లికార్జున్, శ్రీ హాషిమ్ రద్దయిన లోకసభ సభ్యులు.

రద్దయిన లోకసభ సభ్యులలో అనంతపూర్‌కు చెందిన శ్రీ ఆంధోనిరెడ్డికి. నల్లగొండకు చెందిన శ్రీ రామ కృష్ణారెడ్డికి, హైదరాబాద్ నుంచెందిన శ్రీ జి ఎస్. మేల్కోటేకు. విజయవాడకు చెందిన డాక్టర్ కె. ఎల్. రావుకు ఈసారి పార్టీ టికెట్టు లభించలేదు.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి. మురహరిని విజయవాడ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఖరారు యింది.

చిత్తూరు నియోజకవర్గంనుంచి పోటీ చేయడానికి ఆరోగ్య కారణాలవల్ల శ్రీ వరసింహారెడ్డి విరమించగా శ్రీ వి. రాజగోపాల్ నాయుడును కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించారు.

క్రితంసారి లోకసభ ఎన్నికలలో మిర్యాలగూడా నియోజకవర్గం నుంచి మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ వి నరసింహారెడ్డి కడపనుంచి కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ ఈశ్వర రెడ్డి ఎన్నికైనారు.

"కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటు తథ్యం"

శ్రీ సంబూద్రిసాద్ విశ్వాసం

కొచ్చిన్, ఫిబ్రవరి 14 — గత కొంతకాలంలో దేశంలో సంభవించిన శీఘ్ర పరిణామాల దృష్ట్యా, వచ్చే ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెసేతర ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడడం తథ్యమని తాను భావిస్తున్నట్టు మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ ఎమ్.ఎస్ నంబూద్రిపాద్ మొన్న ఇక్కడ ఎన్నికల ప్రెస్‌కన్ఫరెన్స్ ఏర్పాటుచేసిన "ఫేస్-ది-ప్రెస్" కార్యక్రమంలో పాల్గొంటూ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయమైన విజయం సిద్ధించిందని చెప్పుకున్న 1971 ఎన్నికలలోనే దేశంలో ఆ పార్టీకి 48 శాతం ఓట్లు మాత్రమే లభించాయని. ఈసారి ఈ ఓట్లు పూర్తిగా తగ్గిపోయి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం నుంచి పైకొలగక తప్పని పరిస్థితులు తప్పని సరిగా ఏర్పడగలవని శ్రీ నంబూద్రి బాద్ అన్నారు.

కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆశ్చర్యకరంగా తోడ్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కిసాన్ నాయకులు ఆశ్చర్యకరంగా తన పూర్తి సహకారాన్నిస్తారని ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి.వి రాజు నే డిక్కడ వెల్లడించారు.

జరగబోయే లోకసభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుంచి తాను పోటీ చెయ్యాలని తన అభిలాషను ఆశ్చర్యకరంగా వ్యక్తం చేశారని. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆశ్చర్యకరంగా సహకారం ఎంతో అవసరమవుతుందని. అందువల్ల లోకసభకు పోటీచెయ్యాలన్న తన అభిప్రాయాన్ని పరిమించు కోవలసిందిగా కోరామని, అందుకు అతను అంగీకరించారని శ్రీ రాజు పేర్కొన్నారు.

అయితే అందుకు అంగీకరించినందుకు మా కెంతో సంతోషంగా వున్నదని శ్రీ రాజు అన్నారు.

రాష్ట్రంలో 28 స్థానాలకు జనతా పార్టీ అభ్యర్థుల నిర్ణయం

సికిందరాబాద్ లక్ష్మీకాంతమ్మ, హైదరాబాద్ మీర్‌అహమదలీఖాన్, విజయవాడ జి. మురళీమోహన్, అనకాపల్లి పి. వి. చలపతిరావు

గుంటూరు, ఫిబ్రవరి 13 — నేటి రాత్రి ఇక్కడి రాష్ట్ర జనతా పార్టీ అభ్యర్థులు శ్రీ తెన్నేటి విశ్వనాథం పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేసే తమ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేశారు

ఈ నెల 11, 12, 13 తేదీలలో ఇక్కడ శ్రీ తెన్నేటి అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ బోర్డు అభ్యర్థులను ఎన్నిక చేసింది

ఈ సందర్భంగా లభ్యమైన వివరాల వారితో మాట్లాడి తూ. 28 మంది అభ్యర్థుల పేర్లను విడుదలచేశారు. వాటిలో రెండు సీట్లను ప్రజాస్వామ్య కాంగ్రెసుకు కేటాయించడమైనది. మిగిలిన సీట్ల విషయంలో తమతో ఎన్నికల పొత్తుగల పార్టీలతో చర్చలు జరిపిన అనంతరం లభ్యమైన సీట్లను ఈనెల 15 లోగా పేర్లను ప్రకటించనున్నారు.

కాంగ్రెస్‌కు పోటీగా అన్ని సీట్లకు అభ్యర్థులను పెట్టాలనున్నారు.

ఈ 19 నెలలలో అత్యంత స్థిరపరిచిన పరిస్థితిలో వచ్చిన దుష్పరిణామాలను దృష్టిలో వుంచుకుని, అభివృద్ధి కొరకు కాకుండా ప్రజలకు సేవ చేసే విధంగా ప్రభుత్వ స్థానాలకు అభ్యర్థులను ఎన్నిక చేశామని. ఈ ఎన్నికలలో జనతాపార్టీని గెలిపించాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి నియోజకవర్గం నుంచి రిపబ్లికన్ పార్టీకి కేటాయించామని అయన చెప్పారు.

శ్రీకాకుళం: శ్రీ అప్పన్న, ఏలూరు: శ్రీ తెన్నేటి విశ్వనాథం, అనకాపల్లి: శ్రీ పి. వి చలపతిరావు, రాజమండ్రి: శ్రీ పద్మనాభం లక్ష్మీనరసింహారావు, రాజమండ్రి: శ్రీ ఎం వి ఎస్. నంజుండరావు, ఏలూరు: శ్రీ గారపాటి కృష్ణమూర్తి, మచిలీపట్నం: శ్రీ పద్మనాభన్ ప్రభాకర రావు, గుంటూరు: దాక్టర్ కె సదాశివరావు, బాపట్ల: జార్జ్ మాదిగ, నరసరావుపేట: శ్రీ ఎ కోటిరెడ్డి, ఒంగోలు: శ్రీ ఎం. వెంకయ్య నాయుడు, తిరుపతి: శ్రీ అల్లం కృష్ణయ్య (ప్రజాస్వామ్య కాంగ్రెస్). చిత్తూరు: శ్రీ ఎస్. పి బంగారప్ప నాయుడు (ప్రజాస్వామ్య కాంగ్రెస్ రాజంపేట: శ్రీ వి. తిమ్మారెడ్డి. కడప: శ్రీ దుడుగుపాటి రామిరెడ్డి. హిందూపూర్: శ్రీ కె రామచంద్రారెడ్డి. మాజీ ఎం.ఎల్.ఎ అనంతపూర్:— శ్రీ నారాయణస్వామి, కర్నూలు.—ఎం వై. సోమప్పనంద్యాల.— శ్రీ ఎస్. సంజీవరెడ్డి, మహబూబ్‌నగర్.— శ్రీ డి కె సత్యారెడ్డి, హైదరాబాద్:— మీర్ అహ్మద్ అలీఖాన్, సికింద్రాబాద్: శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, మెదక్: శ్రీ వి. నరసింహారెడ్డి, నల్గొండ: శ్రీ బంగారుయాదగిరి, వరంగల్: శ్రీ గోపాలరావు వరంగల్లు, శ్రీ సి. జంగారెడ్డి, విజయవాడ శ్రీ గొట్టిపాటి మురళీమోహన్, కమ్మమెట్టు: శ్రీ జవ్వాది సత్యనారాయణ.

శ్రీ సి కొండ. వి. సి. మూడు రోజుల నేటి రాత్రి ఇక్కడ శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ తెన్నేటి ప్రభృతులతో ప్రజాస్వామ్య కాంగ్రెసులో సీట్ల పద్ధతులు గురించి చర్చలు జరిపినారు

'విజ్ఞత, నిజాయితీలతో ఓటు హక్కు సద్వినియోగపర్చుకోవాలి'

—ఓటర్లకు శ్రీ కె.బి. లాల్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — విజ్ఞత గల పౌరులు నిజాయితీగల అభ్యర్థులకు ఓటు వేయడం ద్వారా ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రతిఓటరు కూడా తన ఓటుహక్కును సద్వినియోగపర్చుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, ప్రభుత్వ ద్వితీయ కార్యదర్శి శ్రీ కె బి.లాల్ ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఎన్నికల నిష్పక్షపాతమైన, స్వేచ్ఛగాను, శాంతియుతంగాను జరిగేటట్టుచూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది, ఎన్నికల యంత్రాంగానిదేనని అయన ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో లోకసభ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయమై శ్రీ లాల్ ఇటీవల "ఆకాశవాణి"లో ప్రసంగిస్తూ, పై విజ్ఞప్తి చేశారు.

ఓటు వెయ్యడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్ళేందుకు ఏ వ్యక్తికి అయినా రెండు కిలోమీటర్లకన్న ఎక్కువదూరం నడవకుండా చూడడానికి అవసరమయిన అన్ని చర్యలను తీసుకున్నట్టు శ్రీ లాల్ తెలిపారు. కొన్ని సందర్భాలలో దూరం రెండు కిలోమీటర్లకన్న తక్కువగాను వుంటుందని అంచనా వేస్తున్నారు

ఓటర్లు తమ ఓటును సద్వినియోగపర్చుకోవడానికై రాష్ట్రంలో ఎన్నికలు జరిగే తేదీ (మార్చి 16) ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించినట్టు శ్రీ లాల్ చెప్పారు.

ఎన్నికలు జరిగే సందర్భంలోను, పోలింగ్‌పై సమయంలోను కొంతి భద్రతల పరిరక్షణకు అగినన్ని ఏర్పాట్లు చేసినట్టు శ్రీ లాల్ వెల్లడించారు. శాంతి, భద్రతల పరిరక్షణకు ఒక్కపోలీసుదాన్ని మాత్రమే కాక, ఆయుధాలు, ఎక్సైజ్ కాపలా, నిఘాలను కూడా వినియోగించడం జరుగుతుందని అయన చెప్పారు.

ఎట్టి భయం లేకుండా ఓటర్లు తమ హక్కును సద్వినియోగపరచుకొనేదానికై వారికి సహకారాన్నిస్తుందని శ్రీ లాల్ వివరించారు.

పాస్పోర్ట్ ఎరువుల ధరల తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 — ట్రాంబేలో ఉత్పత్తి అయ్యే పాస్పేట్ ఎరువుల ధరలను ఫిబ్రవరి 8 వ తేదీనుంచి తగ్గించినట్టు భారతీయ ఎరువుల సంస్థ ప్రకటించింది.

ఆ సంస్థ నిన్న విడుదలచేసిన పత్రికా ప్రకటనలో, పాస్పేట్ ఎరువుల ధరలు తగ్గించాలని ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయాన్ని అనుసరించి ధరలు తగ్గించినట్టు తెలియజేశారు.

శ్రీ అక్కినేనికి 'కళాప్రపూర్ణ' బిరుదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — ప్రముఖ సినీనటుడు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు 'కళాప్రపూర్ణ' బిరుదును ప్రదానం చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్ణయించింది. వచ్చే స్నాతకోత్సవాలలో ఈ బిరుదు ప్రదానం జరుగుతుంది.

వివిధ రాష్ట్రాలలో మరి 31 సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — తమిళనాడు లోని 12 లోకసభ స్థానాలకు అభ్యర్థులను కేంద్ర ఎన్నికల సంఘం నేడు నిర్ణయించింది.

వివిధ రాష్ట్రాలలో మరి 31 మంది అభ్యర్థులను నేడు నిర్ణయించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం పళని నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారు.

క్రితంసారి అయన కృష్ణగిరి నుంచి పోటీచేశారు.

ఈ 12 మందిలో అయిదుగురు రద్దయిన లోకసభలో సభ్యులు. తమిళనాడు మాజీ మంత్రి శ్రీ అర్. థెంపరుమాళ్ ఉత్తర మద్రాసు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారు

తమిళనాడు పి సి సి మాజీ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రాధాకృష్ణన్ గోబిచెట్టి పాలయం నియోజకవర్గం నుంచి పోటీచేస్తారు.

గోబిచెట్టి పాలయం స్థానంలో నేడు నిర్ణయించిన కాంగ్రెస్ అభ్యర్థులలో కేంద్ర మంత్రి శ్రీమతి లూర్దు శేఖర్ కూడా వున్నారు.

దీనితో మొత్తం ఓటర్లలో 62 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించారు

రాష్ట్రంలో ఆరుమధ్యతరహా నీటిపారుదల పథకాలకు కేంద్రంఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — ఆంధ్రప్రదేశ్‌లో ఆరు మధ్యతరహా నీటి పారుదల ఎత్తకాలకు ప్రణాళికాసంఘం ఆమోదం లభించింది.

అవి—పెద్దవాగు రిజర్వాయరు పథకం, ముక్కమామిడి ప్రాజెక్టు, పొగ్గరివాగు ప్రాజెక్టు పట్టిసీమవాగుప్రాజెక్టు మల్లారువాగు ప్రాజెక్టు, కోనం రిజర్వాయర్ పథకం. ఈ ఆరు పథకాలకు మొత్తం 14 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని అంచనా

కోనం రిజర్వాయర్ పథకం మినహా మిగిలిన ప్రాజెక్టులు గోదావరి పరీవాహక ప్రాంతంలో వున్నాయి. వాటివల్ల ఆ ప్రాంతంలోని పలువురు రాష్ట్రాల వాదాలకు గాని. గోదావరి జలాల అనావృష్టికుగాని ఎట్టి భంగంకలుగదోదని అధికార పత్రికా ప్రకటనలో చెప్పారు.

3.76 కోట్ల రూపాయలు ఖర్చుకాగల పెద్దవాగు రిజర్వాయర్ పథకంవల్ల ఏడాదికి 6475 హెక్టార్లు సాగు అవుతాయి ఈ పథకంవల్ల ఖమ్మంజిల్లాలోని గిరిజన ప్రాంతాలు, పశ్చిమగోదావరి ప్రాంతాలు ప్రయోజనం చేకూరుతుంది

47.50 లక్షల రూపాయలు ఖర్చుచ్యే ముక్కమామిడి ప్రాజెక్టువల్ల ఏడాదికి 981 హెక్టార్లకు నీటి వసతి లభిస్తుంది. ఈ ప్రాజెక్టు కూడా ఖమ్మంలోని గిరిజన ప్రాంతాలకు ఎంతో దోహదం చేస్తుంది.

1.96 కోట్ల రూపాయలు ఖర్చుకాగల పొగ్గరివాగు ప్రాజెక్టువల్ల 2.085 హెక్టార్లకు నీటి సరుపాయం లభిస్తుంది.

పట్టిసీమవాగు పథకంవల్ల 0.918 హెక్టార్లు భూమి సాగులోనికి వస్తుంది. ఈ పథకానికి 5.40 కోట్లరూపాయలు ఖర్చవుతుంది.

మల్లారువాగు ప్రాజెక్టుకు 1.52 కోట్లు ఖర్చవుతుంది. దీనివల్ల ఏడాదికి 3.050 హెక్టార్ల భూమి సాగులోనికి వస్తుంది.

కోనం రిజర్వాయర్ పథకానికి 1.48 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది ఇది ఏడాదికి 4.007 హెక్టార్లకు నీటి వరపరా చేస్తుంది.

ఎన్నికలపోటీనుంచి శ్రీ ఎస్. కె. పాటిల్ విరమణ

బొంబాయి, ఫిబ్రవరి 13 — లోకసభ ఎన్నికలలో తాను పోటీకి బొంబాయి నియోజకవర్గం నుంచి పోటీ చేయబోవడంలేదని నిర్ణయించుకున్నట్టు శ్రీ ఎస్. కె పాటిల్ నే డిక్కడి ప్రకటించారు

శ్రీ పాటిల్ ఒక ఎత్రికా ప్రకటన చేస్తూ, దక్షిణ బొంబాయి నియోజకవర్గానికై తన పేరును ఏకగ్రీవంగా బొంబాయి సంస్థా కాంగ్రెస్ సిఫారసుచేసిందని. అయితే ఈ విషయంలో కొన్ని కుట్రలు జరిగాయని తనకు తెలిసినట్టు చెప్పారు.

అందువల్ల ఈ విషయాన్ని కూలంకషంగా పరిశీలించిన పిమ్మట తాను ఎన్నికలలో పోటీనుంచి విరమించుకుంటున్నట్టు వ్యక్తిగత విద్వేషాలు తొలగిపోవడానికే ఈ నిర్ణయాన్ని గైకొన్నట్టు శ్రీ పాటిల్ తన ప్రకటనలో వివరించారు.

రాష్ట్రంలో అరుమధ్యతరహా నీటిపారుదల పథకాలకు కేంద్రంఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — ఆంధ్రప్రదేశ్‌లో ఆరు మధ్యతరహా నీటి పారుదల ఎత్తకాలకు ప్రణాళికాసంఘం ఆమోదం లభించింది.

అవి—పెద్దవాగు రిజర్వాయరు పథకం, ముక్కమామిడి ప్రాజెక్టు, పొగ్గరివాగు ప్రాజెక్టు పట్టిసీమవాగుప్రాజెక్టు మల్లారువాగు ప్రాజెక్టు, కోనం రిజర్వాయర్ పథకం. ఈ ఆరు పథకాలకు మొత్తం 14 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని అంచనా

కోనం రిజర్వాయర్ పథకం మినహా మిగిలిన ప్రాజెక్టులు గోదావరి పరీవాహక ప్రాంతంలో వున్నాయి. వాటివల్ల ఆ ప్రాంతంలోని పలువురు రాష్ట్రాల వాదాలకు గాని. గోదావరి జలాల అనావృష్టికుగాని ఎట్టి భంగంకలుగదోదని అధికార పత్రికా ప్రకటనలో చెప్పారు.

3.76 కోట్ల రూపాయలు ఖర్చుకాగల పెద్దవాగు రిజర్వాయర్ పథకంవల్ల ఏడాదికి 6475 హెక్టార్లు సాగు అవుతాయి ఈ పథకంవల్ల ఖమ్మంజిల్లాలోని గిరిజన ప్రాంతాలు, పశ్చిమగోదావరి ప్రాంతాలు ప్రయోజనం చేకూరుతుంది

47.50 లక్షల రూపాయలు ఖర్చుచ్యే ముక్కమామిడి ప్రాజెక్టువల్ల ఏడాదికి 981 హెక్టార్లకు నీటి వసతి లభిస్తుంది. ఈ ప్రాజెక్టు కూడా ఖమ్మంలోని గిరిజన ప్రాంతాలకు ఎంతో దోహదం చేస్తుంది.

1.96 కోట్ల రూపాయలు ఖర్చుకాగల పొగ్గరివాగు ప్రాజెక్టువల్

ప్రజాస్వామ్యం, పౌరహక్కులకై పోరాడేవారికి మద్దతు

మార్క్సిస్టుపార్టీ నాయకుడు ప్రమోద్‌దాస్‌గుప్త ప్రకటన

భువనేశ్వర్, ఫిబ్రవరి 14— రానున్న లోకసభ ఎన్నికలలో ప్రజాస్వామ్యం, పౌరహక్కుల కోసం పోరాడే జనతా పార్టీతో సహా ఎవరినైనా తమ పార్టీ బలపరుస్తుందని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్త నిన్న ఇక్కడ చెప్పారు.

అఖిలపక్ష సంఘాన్ని ఏర్పాటు చేయాలని, ఎన్నికల న్యాయంగాను, స్వేచ్ఛగాను జరగడానికి హామీగా పరిస్థితులను కల్పించాలని శ్రీ దాస్‌గుప్త చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులో ఎన్నికల పద్ధతుల్లో చేసుకోవడాన్ని ఆయన విమర్శించారు. అత్యయిక పరిస్థితి రద్దు చేయాలని కోరే కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసుతో ఎలా చేతులు కలిపిందని ఆయన ప్రశ్నించారు.

పశ్చిమ బెంగాల్‌లోని 42 లోకసభ స్థానాలలో 15 సీట్ల విషయంలో జనతా పార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసులతో ఎన్నికల పద్ధతులు చేసుకొన్నట్టు ఆయన వివరించారు.

కాని పురూలియా నియోజకవర్గంలో అభ్యర్థిని నిలబెట్టకూడదని జనతాపార్టీ నిర్ణయించకపోతే, ఆ సీటులో ఫార్వర్డ్ బ్లాక్ తన అభ్యర్థిని నిలబెడుతున్నట్టు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందువల్ల జనతాపార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసు ఇప్పుడు 14 స్థానాలలో పోటీ చేస్తాయి.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తొలుత 21 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించింది. కాని, 24 పరగణాల జిల్లాలోని జాయ్‌నగర్ లోకసభ సీటులో రద్దయినలోకసభ సభ్యుడు శ్రీ శక్తి సర్కార్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. అందువల్ల ఆయనకు అనుకూలంగా మార్క్సిస్టు పార్టీ తమ అభ్యర్థిని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది.

కాంగ్రెసుతో చేసుకొన్న పద్ధతుల్ల ప్రకారం ఆ సీటులో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో 1971 లోకసభ ఎన్నికలలో మార్క్సిస్టు పార్టీ 20 స్థానాలలో గెలుపొందింది.

పశ్చిమ బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 14—ఎన్నికల ప్రచారానికి ఉమ్మడి వ్యూహాన్ని తయారు చేయడానికి కమ్యూనిస్టుపార్టీతో త్వరలో సంప్రదింపులు ప్రారంభిస్తామని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీఅరుణ్ కుమార్ మొయిత్రా నిన్నఇక్కడ విలేకరులతో చెప్పారు. ఆ సమన్వయం గురించి ఇంతకు ముందే చర్చించినట్టు ఆయన తెలియజేశారు.

బీహార్‌లో ప్రజాస్వామ్య కాంగ్రెసుతో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల పద్ధతులుగాని, అవగాహనగాని - చేసుకొన్నట్టు వచ్చిన వార్తల ప్రభావం పశ్చిమ బెంగాల్‌లో ఏమీ వుండదని ఆయన అన్నారు.

తమ పార్టీ ఎన్నికల వ్యూహాన్ని గురించి వివరిస్తూ, ఓటరు ప్రాంతాలలో పెద్ద బహిరంగ సభలు జరపడంతోపాటు, కాంగ్రెసు పార్టీ సందేశాన్ని వెనుకబడిన ప్రాంతాలలో అందించడానికి తమ అంగబలాన్ని, శక్తిని కేంద్రీకరిస్తామని శ్రీ మొయిత్రా తెలియజేశారు. "మా పార్టీ కార్యకర్తలు ప్రతి ఓటరును, ప్రత్యేకించి వెనుకబడిన తరగతులవారిని కలుసుకొంటారని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ జి. ఎస్. విఠల్ పెట్రోల్ పరిశ్రమ అధ్యక్షుడు పరిశోధన, అభివృద్ధి సంస్థలను నెలకొల్పవలసిన అవసరాన్ని స్పష్టీకరించినట్టు కాన్పూర్ వార్త.

హైదరాబాద్ పోలీస్ అకాడమీకి మరి 75 ఎకరాల స్థలం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14 —ఇక్కడి వేషన్ పోలీస్ అకాడమీ ప్రస్తుతం రెండువందల ఎకరాలలో వున్నది. దానికి అనుకొని మీర్ అలంత్యాంకు వద్దవున్న 75 ఎకరాలను ఆ అకాడమీ త్వరలో చేకరిస్తుందని దాని డైరెక్టర్ శ్రీ ఎస్. ఎమ్. డియాజ్ చెప్పారు.

ఐ. పి. ఎస్. ప్రొబేషనర్లకు కొండలు ఎక్కడంలోను, ఈతవంటి కార్యకలాపాలలో శిక్షణ ఇచ్చే విభాగం అకాడమీ అవరణను విస్తరింపజేయడం వాటా అవసరమని ఆయన అన్నారు. అవరణలో అకాడమీ ప్రస్తుతం ఈతకొలను ఒకదాన్ని నిర్వహిస్తున్నది. కొంతమంది అధికారులకు సర్వారోహణలో శిక్షణ ఇచ్చే పథకాలు రూపొందుతున్నాయి. ఈ శిక్షణ హైదరాబాద్‌లో లేదా మధ్యప్రదేశ్‌లోని శివపురిలో ఇచ్చే విషయాన్ని అధికారులు పరిశీలిస్తారు. సర్వారోహణలో 7వ ప్రాతిపదిక శిక్షణ మొన్న పూర్తయింది. ఆరుగురు ~~[illegible]~~ ఐ. పి. ఎస్. ప్రొబేషనర్లు జాతీయ పోలీస్ అకాడమీలో ఇక్కడ శిక్షణ పొందుతున్నారు.

రాష్ట్రంలో మరి 730 ఆహార కేంద్రాలు

గిరిజన సంక్షేమశాఖ ఉత్తరువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14— తెలంగాణాలోని లంబాడీలు, ఎరుకల తులాలకు చెందిన అరు సంవత్సరాల లోపు వయస్సు 37,500 మంది, పాఠశాలలకు హాజరు కానట్టి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అదనంగా పౌష్టికాహారం లభింపజేసే ఉద్దేశంతో 680 ఆహార సరఫరా కేంద్రాలను ప్రారంభించవలసిందిగా గిరిజన సంక్షేమ శాఖ ఉత్తరువులు జారీ చేసింది.

కొత్తా ఆంధ్ర జిల్లాలో 10,800 మందికి ప్రయోజనం చేకూరే విధంగా మరి 150 ఆహార సరఫరా కేంద్రాలను ప్రారంభించవలసిందిగా కూడా ఆ శాఖ ఉత్తరువులు జారీ చేసింది.

ఇప్పటికే 1,77,740 మంది గిరిజన బాలబాలికలకు, స్త్రీలకు ప్రత్యేక పౌష్టికాహారం సరఫరా చేస్తున్న 2,819 కేంద్రాలు కాక, అదనంగా ఈ 730 కేంద్రాలను ప్రారంభిస్తున్నారు.

యు. పి. నుంచి 21 నామినేషన్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— యు. పి. నుంచి లోకసభ ఎన్నికలలో పోటీచేసేందుకు నిన్న సాయంత్రం వరకు 21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ 21 మందిలో 14 మంది ఇండిపెండెంట్లు, ముగ్గురు పి. సి. ఐ. బి. ఎల్. డి. రామరాజ్య పరిషత్, ఆర్. ఎస్. పి. (మార్క్సిస్ట్, లెనినిస్ట్), రివల్లిడన్ పార్టీలు ఒక్కొక్కరు చొప్పున వున్నారు.

నిన్న నామినేషన్లు వేసిన వారిలో రద్దయిన లోకసభలో సి.పి.ఐ. సభ్యుడు శ్రీ జార్జ్‌ఫర్నాండెస్ మొదలి నియోజకవర్గం నుంచి తిరిగి పోటీ చేస్తున్నారు.

సోవియెట్ రష్యా

మాస్కో, ఫిబ్రవరి 14— సోవియెట్ రష్యా అధ్యక్షులు శ్రీ ఎ.కొలాస్ పడ్గోర్నీ భారత రాష్ట్రపతి మృతికి సంతాపాన్ని తెలియజేసేందుకు మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి వచ్చారు.

శ్రీ అహ్మద్ మరణ వార్త పత్రికలతో దిగ్భ్రాంతుల్ని చేసిందని పేర్కొంటూ, తన సంతాపాన్ని, ప్రధాని కోసిగిన్, శ్రీ బ్రెజ్నెవ్, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం, సోవియెట్ ప్రభుత్వం సంతాపాలను భారత ప్రజలకు, ప్రధానికి తెలియజేయవలసిందిగా భారత రాయబారి శ్రీ ఐ. కె. గుజ్రాల్‌కు చెప్పారు.

మాస్కోలోని భారతీయులు తమ సంతాపం తెలియజేశారు.

"గొప్ప రాజనీతిజ్ఞుడు, దేశభక్తుడు"

—శ్రీ అహ్మద్ స్మృతికి పలువురి జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఇక్కడి సంఘాలు, సింధ్ ప్రాంతానికి ఉద్యోగుల సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

కీర్తి శేషుడయిన రాష్ట్రపతి అగ్రశ్రేణికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞుడని సోవియెట్ యూనియన్ గొప్ప మిత్రుడు' అయిన శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించడానికి సుప్రీమ్ సోవియెట్ ప్రెసీడియం ఫైస్-ప్రెసిడెంట్ ఎన్. ఎం. షవనోవ్ నాయకత్వాన ఉన్నత స్థాయి సోవియెట్ ప్రతినిధి వర్గం ప్రత్యేక విమానంలో మొన్న ఇక్కడకు వచ్చింది.

ఆ ప్రతినిధివర్గంలో సుప్రీమ్ సోవియెట్ ప్రెసీడియం కార్యదర్శి ఎం.పి.జార్గిన్, విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి ఎన్. వి. పిర్యుబిన్ కూడా వున్నారు. ఆ ప్రతినిధి వర్గానికి విదేశాంగ మంత్రి శ్రీ జవాన్ స్వాగతం చెప్పారు.

సిరియా ఉపప్రధాని శ్రద్ధాంజలి

సిరియా ఉపప్రధాని జమిర్‌షాయా నేడిక్కడకు రాగానే శ్రీ అహ్మద్ మృతి చెందడంవల్ల తమ దేశం ఎంతో విచారిస్తున్న దన్నాడు.

టాంజానియా నాయకుల శ్రద్ధాంజలి

టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే, ప్రథమ ఉపాధ్యక్షుడు అబూద్ జంబే, ప్రధాని రష్షిదీకవావా, విదేశాంగ మంత్రి ఇబ్రహీమ్‌కదుమ్‌లోకలసి దార్-ఇ-సలామ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి మొన్న వెళ్ళి సంతాప ప్రకటన గ్రంథంలో సంతకాలు చేశారు.

ప్రెసిడెంట్ నైరేరే ఆ కార్యాలయంలో అయిదు నిమిషాలపాటు వుండి, శ్రీ అహ్మద్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేయవలసిందని ఇండియన్ హైకమిషనరును కోరినట్టు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుని శ్రద్ధాంజలి

సెనెట్ చైర్మన్ హబిబుల్లా ఖాన్ నాయకత్వాన పాకిస్తాన్ ప్రతినిధివర్గం మొన్న విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు లోకసభ స్పీకర్ శ్రీ బి. ఆర్. భగత్ స్వాగతం చెప్పారు. ఆ ప్రతినిధి వర్గంలో విదేశ వ్యవహారాల శాఖ డైరెక్టర్ జనరల్ మీర్ హయత్ మెహదీ కూడా వున్నారు. ఇండియా, పాకిస్తాన్‌ల స్వాతంత్ర్య వాదనలో శ్రీ అహ్మద్ గణనీయమైన కృషి చేశారని, స్వాతంత్ర్య పోరాటంలో పెక్కు త్యాగాలు చేశారని ఖాన్ శ్రద్ధాంజలి ఘటించారు.

ఫిన్లాండ్ అధ్యక్షుని సందేశం

ఫిన్లాండ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉర్హో కెక్కొనెన్ తాత్కాలిక రాష్ట్రపతికి శ్రీ బి. డి. జట్టికి సంతాప సందేశం పంపుతూ, శ్రీ అహ్మద్ మృతి తమను కలచివేసిందని పేర్కొన్నారు.

భూటాన్ రాజు సంతాపం

భూటాన్ రాజు జిగ్మీ సింగ్యేవాంగ్‌చుక్ ప్రధాని శ్రీమతి గాంధికి సంతాపసందేశం పంపుతూ, శ్రీ అహ్మద్ మృతివల్ల భారత దేశం పొందుతున్న దుఃఖంతో భూటాన్ ప్రజలు పాలుపంచుకుంటున్నారని, ఆయన భూటాన్‌కు స్నేహితుడని అన్నారు. శ్రీ అహ్మద్ ఆత్మశాంతికోసం భూటాన్‌లో ప్రార్థనలు జరుగుతున్నాయన్నారు.

బర్మా అధ్యక్షుని శ్రద్ధాంజలి

"రాష్ట్రపతి మరణవార్త నాకు, నా భార్యకు ఎంతో విషాదం కల్గించింది. శ్రీ అహ్మద్‌కు, ఆయన భార్యకు స్వాగతం చెప్పవలసిన తరుణంలో ఈ దారుణం జరగడం విచారకరం" అని బర్మా అధ్యక్షుడు నెవిన్. శ్రీ జట్టికి పంపిన సందేశంలో పేర్కొన్నారు.

శ్రీలంక అధ్యక్షుని సంతాపం

శ్రీలంక ప్రెసిడెంట్ శ్రీ విలియం గోపల్లవ శ్రీ జట్టికి సందేశం పంపుతూ, శ్రీ అహ్మద్ మృతి ఇండియాకు తీరని నష్టమన్నారు.

తన తరఫున, శ్రీలంక ప్రజల తరఫున ఆయన శ్రీ అహ్మద్ కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

ప్రపంచ శాంతి మండలి సంతాపం

సోఫియాలో ప్రపంచ శాంతి మండలి ప్రెసీడియం సమావేశమై శ్రీ అహ్మద్ మృతికి సంతాపసూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించింది. సోఫియాలో ఇండియా రాయబారికి సందేశం పంపుతూ శ్రీ అహ్మద్ మృతివల్ల సంతాపం తెలిపింది.

నేపాల్ రాజు సంతాపం

శ్రీ అహ్మద్ మృతివల్ల నేపాల్ రాజు వీరేంద్ర గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీ జట్టికి ఆయన పంపించిన సందేశం పంపుతూ "రాష్ట్రపతి మరణవార్త నాకు, రాణికి తీవ్ర విచారాన్ని కల్గించింది. ఆయన మృతితో ఇండియా గొప్ప దేశభక్తుని, నేపాల్ గొప్ప స్నేహితుని కోల్పోయాయి. నేపాల్ ప్రజలు, ప్రభుత్వం తరఫున భారత ప్రభుత్వానికి, దేశం అంతా, ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు.

మార్షల్ టిటో శ్రద్ధాంజలి

శ్రీ ఫక్రుద్దీన్ మరణం పట్ల సంతాపం తెలుపుతూ యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో ప్రధాని శ్రీమతి గాంధికి సందేశం పంపారు.

భారతదేశం గొప్ప దేశభక్తుని, రాజనీతిజ్ఞుని కోల్పోయిందని, శ్రీ అహ్మద్ జీవితాంతం భారత ప్రజల ప్రయోజనాల కోసం సేవచేశారని, అలీనోద్యమానికి ఆయన చేసిన సేవ అపారమని టిటో పేర్కొన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుని సందేశం

ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహ్మద్ దావూద్ శ్రీమతి గాంధికి సందేశం పంపుతూ, శ్రీ అహ్మద్ మృతివార్త ఎంతో విచారాన్ని కలిగించినట్టు చెప్పారు.

ఇరాన్ షా సంతాపం

ఇరాన్ షా మహ్మద్ రేజా పెహెలవీ శ్రీ జట్టికి సందేశం పంపుతూ, శ్రీ ఫక్రుద్దీన్ మృతివల్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారత ప్రజలకు ఆయన సానుభూతి తెలిపారు.

కెన్యాట్టా సందేశం

"అలీనోద్యమానికి శ్రీ అహ్మద్ అవిరామంగా కృషి చేశారు. ఇండియా, కెన్యాల మధ్య సంబంధాల అభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను" అని కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యాట్టా భారత ప్రభుత్వానికి పంపిన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

సిక్కిం పి. సి. సి. సంతాప ప్రకటన

గాంగ్‌టక్, ఫిబ్రవరి 14— మొన్న ఇక్కడ సిక్కిం ముఖ్యమంత్రి కాజీలెండుప్ దోర్జీ అధ్యక్షతన జరిగిన సిక్కిం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు. సమావేశ సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించారు. రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతివల్ల దేశం ఒక సమర్థుడైన పరిపాలనాదక్షుని, నెమ్మదస్తుడిని కోల్పోయిందన్న అభిప్రాయాన్ని తీర్మానంలో వ్యక్తం చేశారు.

కేరళ మంత్రివర్గం

తిరువనంతపురం, ఫిబ్రవరి 14— మొన్న ఇక్కడ కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల ప్రత్యేక సమావేశంలో, దర్బార్‌హాల్‌లో జరిగిన సచివాలయం అధికారులు, ఉద్యోగుల సమావేశంలోను రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ తీర్మానాలు ఆమోదించారు. సచివాలయం ఉద్యోగుల సమావేశానికి మంత్రులు కూడా హాజరయ్యారు. సమావేశ సభ్యులు రాష్ట్రపతి శ్రీ అహ్మద్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ముఖ్యమంత్రి శ్రీ మేనన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

యు.జి.సి. ప్రతినిధివర్గం బంగ్లాదేశ్ పర్యటన రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 — రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతి కారణంగా యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ ప్రతినిధివర్గం తన బంగ్లాదేశ్ పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకొన్నది.

ఈ ప్రతినిధి వర్గానికి యు.జి.సి. వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ సతీస్‌చంద్ర నాయకత్వం వహిస్తున్నారు.

ప్రొఫెసర్ చంద్ర మొన్న రాష్ట్రపతి భవనంలో శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పార్థివ కాయంపై పుష్పగుచ్ఛాన్ని వుంచారు.

రాష్ట్రపతికి శ్రీ బసవలింగప్ప జోహార్లు

బెంగుళూరు, ఫిబ్రవరి 14—అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రత్యేక ప్రతినిధి శ్రీ బసవలింగప్ప మొన్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సేవాపరికి జోహార్లు అర్పిస్తూ ఒక ప్రకటన చేశారు.

మైసూరు రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సంఘం

మైసూరు రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సంఘ కార్యదర్శి దక్షిణ భారత ఫొటోగ్రాఫర్ల సంస్థ అనుబంధ వ్యాపార సంస్థల డైరెక్టరు శ్రీ ఎస్. ఆర్. శ్రీనివాసన్ మొన్న చేసిన ప్రకటనలో శ్రీ రిత్రశేషులు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సంస్మరణార్థం రేపు అన్ని ఫోటో స్టూడియోలను మూసివేయాలని దక్షిణ భారతంలోని ఫొటోగ్రాఫర్లకు విజ్ఞప్తి చేశారు.

ఉడిపిలో సంతాప సభ

ఉడిపి, ఫిబ్రవరి 14—మొన్న ఇక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

సభలో కేంద్ర మంత్రి శ్రీ టి. ఏ. పాయి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ వివిధ హోదాలలో ప్రజలకు చేసిన సేవలను ప్రస్తావించి ఆయన సేవానిరతికి జోహార్లు అర్పించారు.

బర్మా అధ్యక్షుని సంతాపం

రంగూన్, ఫిబ్రవరి 14 — బర్మా ప్రెసిడెంట్ నెవిన్ మొన్న ఒక సందేశంలో శ్రీ అహ్మద్ మృతికి ప్రగాఢమైన సంతాపాన్ని తెలిపారు.

రాష్ట్రపతి శ్రీ అహ్మద్‌కు స్వాతంత్ర్య యోధుల శ్రద్ధాంజలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14— మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో స్వర్గీయ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు స్వాతంత్ర్యయోధులు శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రపతి కుటుంబసభ్యులకు తమసంతాపాన్ని తెలియజేస్తూ సమావేశంలో వారొక తీర్మానం ఆమోదించారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. హనుమయ్య, డాక్టరు పి. శివరామరావు సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతికి, రాష్ట్ర యువజనకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు ఒక ప్రకటనలో మొన్న సంతాపం వ్యక్తం చేశారు.

కాంగ్రెసు వాదులకు పి. సి. సి. మాజీ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 14—విశేషాలిస్తూ ఇటీవలి విన్నవించిన, రాబోయే లోకసభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులందరి విజయానికి సమైక్యంగా కృషిచేయవలసిందిగా రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదులకు ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీవీర మాచనేని వెంకటనారాయణ ఒక ప్రకటనలో విన్న విజ్ఞప్తిచేశారు.

మృతికి, రాష్ట్ర యువజనకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు ఒక ప్రకటనలో మొన్న సంతాపం వ్యక్తం చేశారు.

రాష్ట్రపతి అహ్మద్ మృతికి రాష్ట్ర నాయకుల సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14—రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ హఠాన్మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కాదేపల్లి సత్యనారాయణ మొన్న ఒక ప్రకటన చేశారు.

"రాష్ట్రపతి శ్రీ అహ్మద్ ఆకస్మిక మరణవార్త నమ్మదిగ్భ్రాంతుడిని చేసింది. ఆయన మరణంతో మనం ఒక గొప్ప దేశభక్తుడిని, స్వాతంత్ర్య సమర యోధుడిని, రాజనీతిజ్ఞుడిని కోల్పోయాము. జాతి మనగడకు శ్రీ అహ్మద్ సేవలు అవసరమయిన ఈ తరుణంలో ఆయన మనలను వీడిపోవడం అత్యంత విచారకరం. శ్రీ అహ్మద్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని శ్రీ కాదేపల్లి తన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ మండలి వెంకటకృష్ణారావు

రాష్ట్రపతి మరణవార్త తన తెంతో దుఃఖాన్ని కలిగించిందని, ఆయన మరణంతో దేశానికి తీరనిలోటు ఏర్పడిందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు తన సంతాపం వ్యక్తపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు రాష్ట్రపతి మరణం పట్ల తన విచారాన్ని వెలిబుచ్చారు.

శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణంతో దేశం ఒక గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందని రాష్ట్ర దూరిజం శాఖ మంత్రి డాక్టర్ సి.హెచ్. దేవానందరావు అన్నారు.

శ్రీ అహ్మద్ గొప్ప దేశభక్తుడని, నెమ్మదిగల మనిషని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సరకాల శేషావతారం అభివర్ణించారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి

రాష్ట్రపతి మరణంపట్ల తన సంతాపాన్ని ప్రకటిస్తూ రాష్ట్రపంచాయితీ సంక్షేమ శాఖామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఒక ప్రకటన చేశారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఆకలావు లక్ష్మణదాసు రాష్ట్రపతి శ్రీకృష్ణయ్య తన విచారాన్ని వ్యక్తంచేశారు.

అహ్మద్ మరణంవల్ల తన సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఒకప్రకటన చేశారు. "మన ప్రియతమ రాష్ట్రపతి శ్రీ అహ్మద్ మరణవార్త నాకు దిగ్భ్రాంతిని, విచారాన్ని కలిగించింది. ఆయన జాతిసేవకు అంకితమయిన మహోన్నతవ్యక్తి. ఆయనస్మృతికి నా శ్రద్ధాంజలి" అని శ్రీ లక్ష్మణదాసు తన ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి

రాష్ట్రపతి మరణం దేశప్రజలను అతి విషాదంలో ముంచివేసిందని రాష్ట్ర పురావాస శాఖ మంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి అన్నారు.

పి.పి.ఐ. ప్రధాన కార్యదర్శి, కాసనపల్లి రాజు శ్రీ టి. హయగ్రీవాచారి రాష్ట్రపతి మరణంపట్ల తన విచారాన్ని వ్యక్తం చేశారు.

శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య

రాష్ట్రపతి మరణించారన్న వార్తనమ్మలేకపోయింది. "భారత రాజకీయరంగం నుంచి మరో పటిష్ఠమైన మృత్యువు తన దరికి చేర్చుకున్నది." అని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నేగం అబీదా అహ్మద్‌కు, శ్రీ అహ్మద్ కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తు అదొక ప్రకటన చేశారు.

శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్

ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు గవర్నర్‌గా చేసిన శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ రాష్ట్రపతి మరణానికి తన విచారాన్ని వ్యక్తం చేశారు. "అయన నాకెంతో విశ్వసనీయులు" ఇంగ్లండ్‌లో మేమిద్దరం కలసి చదువుకున్నాము. ఆయన గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్యసమరయోధుడు. పదవుడయిన న్యాయవేత్త" అని శ్రీ ఖాన్ తన విచారాలర్పించారు.

శ్రీ వావిలాల

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆకస్మిక మృతివల్ల రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన విచారాన్ని వ్యక్తంచేశారు.

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ స్మృతికి పలువురి జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఇక్కడి సంఘాలు, సింధ్ ప్రాంతానికి ఉద్యోగుల సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

కీర్తి శేషుడయిన రాష్ట్రపతి అగ్రశ్రేణికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞుడని సోవియెట్ యూనియన్ గొప్ప మిత్రుడు' అయిన శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించడానికి సుప్రీమ్ సోవియెట్ ప్రెసీడియం ఫైస్-ప్రెసిడెంట్ ఎన్. ఎం. షవనోవ్ నాయకత్వాన ఉన్నత స్థాయి సోవియెట్ ప్రతినిధి వర్గం ప్రత్యేక విమానంలో మొన్న ఇక్కడకు వచ్చింది.

ఆ ప్రతినిధివర్గంలో సుప్రీమ్ సోవియెట్ ప్రెసీడియం కార్యదర్శి ఎం.పి.జార్గిన్, విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి ఎన్. వి. పిర్యుబిన్ కూడా వున్నారు. ఆ ప్రతినిధి వర్గానికి విదేశాంగ మంత్రి శ్రీ జవాన్ స్వాగతం చెప్పారు.

సిరియా ఉపప్రధాని శ్రద్ధాంజలి

సిరియా ఉపప్రధాని జమిర్‌షాయా నేడిక్కడకు రాగానే శ్రీ అహ్మద్ మృతి చెందడంవల్ల తమ దేశం ఎంతో విచారిస్తున్న దన్నాడు.

టాంజానియా నాయకుల శ్రద్ధాంజలి

టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే, ప్రథమ ఉపాధ్యక్షుడు అబూద్ జంబే, ప్రధాని రష్షిదీకవావా, విదేశాంగ మంత్రి ఇబ్రహీమ్‌కదుమ్‌లోకలసి దార్-ఇ-సలామ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి మొన్న వెళ్ళి సంతాప ప్రకటన గ్రంథంలో సంతకాలు చేశారు.

ప్రెసిడెంట్ నైరేరే ఆ కార్యాలయంలో అయిదు నిమిషాలపాటు వుండి, శ్రీ అహ్మద్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేయవలసిందని ఇండియన్ హైకమిషనరును కోరినట్టు ఇక్కడకు అందిన వార్తలనుబట

కోటప్పకొండకు రైల్వే అధికారుల ప్రత్యేకపు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14— మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం గుంటూరు, నంద్యాల మధ్య 18 వరకు ప్రత్యేక సౌకర్యాన్ని హెచ్చిస్తున్నట్టు రైల్వే అధికారులు మొన్న ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ స్పెషల్‌లో నడిచే వాలుగు జతల రైళ్ళకు గుంటూరు, నరసరావుపేట మధ్య పది బోగీలు వేస్తారు. అంతేకాకగుంటూరు, నంద్యాల మధ్య రెండు జతల రైళ్ళు అదనంగా 9 లేక పది బోగీలతో నడుస్తాయి.

ఒకవేళ అత్యవసరంగా కావలసివస్తే నడపడానికి వీలుగా పది బోగీలతో ఒక రైలును గుంటూరులో సిద్ధంగావుంచుతారు. గుంటూరు, నరసరావుపేట, మిరుమాళ్ళ స్టేషన్‌లలో ప్రత్యేక సిబ్బందిని నియమించారు. వీరు ట్రాఫిక్ అవసరాలనుబట్టి ఎప్పటికప్పుడు రైళ్ళు నడిపే విషయమై నిర్ణయాలు గైకొంటారు.

పులికాట్ సరస్సులో చేపల పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

నెల్లూరులో శ్రీ బి. రత్నసభాపతి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఫిబ్రవరి 14— పులికాట్ సరస్సు ప్రాంతంలో చేపలపెంపకం అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయడానికి ఉద్దేశించిన పథకం పరిశీలనలో వున్నదని, అది ఈ ప్రాంతంలో మత్స్యపరిశ్రమకు ఒక వరప్రసాదంగా రూపొందగలదని, చేపల రకాలు ఎగుమతులు విదేశీమారక ద్రవ్యార్జనకు దోహదంచేస్తున్నాయని, రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు చెయిర్మన్ శ్రీ బి. రత్నసభాపతి విన్న ఇక్కడ చెప్పాడు.

శ్రీ రత్నసభాపతి విన్న పులికాట్ సరస్సు ప్రాంతాన్ని సందర్శించి, కొల్లేరు సరస్సు ప్రాంతంలో మాదిరి ఈ సరస్సు ప్రాంతంలోకూడా చేపల రకాల పెంపకం అభివృద్ధికి దోహదంచేసే వరదులు అవకాశాల గురించి పరిశీలించారు. మత్స్య పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆయన వెంట వున్నారు.

ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలో 461 చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించి, బంగాళా ఖాతంతో పొత్తు కలిగి వున్న పులికాట్ సరస్సు ప్రాంతంలో 70 పైన్నల గ్రామాలు వున్నాయి. వాటిలో చేపలుపట్టే వృత్తిపై ఆధారపడిన 1020 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ ప్రాంతంలో 2,016 మంది కాంట్రాక్టు చేపల పట్టడంలో నేర్పరులు.

ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులలోవున్న ఈ (పులికాట్) సరస్సులోని నీరు బంగాళాఖాతంలో వడుతున్నది. ఆంధ్ర ప్రాంతంలోని ఈ సరస్సులో సుమారు 38 కోట్ల రూపాయలు విలువచేసే సుమారు పదివేల టన్నుల చేపలు లభిస్తాయి. ఈ ప్రాంతంలోని చేపలను పెద్ద ఎత్తున విదేశాలకు ఎగుమతి చేయడానికై ప్రభుత్వం తగు చర్యలు గైకొంటున్నది.

రాష్ట్ర మత్స్య పరిశ్రమల శాఖ పులికాట్ సరస్సు ప్రాంతంలో చేపల పరిశ్రమ అభివృద్ధికి ఒక దార్యాప్తు కార్యక్రమాన్ని చేపట్టింది. కొల్లేరు ప్రాంతంలో మాదిరి పులికాట్ సరస్సు ప్రాంతంలో కూడ చేపల చెరువులు త్రవ్వించాలని దర్యాప్తుచేసిన పిమ్మట సరస్సు ప్రాంతంలోని పుడి, కుప్పం, తడ, రామాపురం బందిరేవు గ్రామాలకు చెందిన 25 ఎకరాలలో చేపల చెరువులు త్రవ్వించే అవకాశం వున్నది.

కొల్లేరు ప్రాంతంలో 70 చేపల చెరువుల త్రవ్వకానికి ఆర్థిక సహాయం చేయడానికి 209.26 లక్షల ఖర్చుతో ఒక పథకాన్ని ఎ. ఆర్. డి. సి. మంజూరు చేసినట్టు శ్రీ రత్నసభాపతి తెలియజేశారు.

ఈ పథకం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో అమలు జరుగుతున్నదని, దాని కింద కృష్ణా జిల్లాలో 24 చేపల చెరువులను, పశ్చిమ గోదావరి జిల్లాలో 19 చేపల చెరువులను త్రవ్వించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నేటి త్రవ్వకానికి 35 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు.

గవరవరం అప్పర్ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయుడు శ్రీ జానంకి వెంకటరత్నం రాష్ట్ర ప్రభుత్వం అవార్డు పొందిన సందర్భంగా, కొయ్యలగూడెంలో డాక్టర్ ధర్మపాల్ ఆయనను నూతన వస్త్రాలతో సన్మానిస్తున్న చిత్రం

డిటెన్షన్‌లోవున్న ఉద్యోగుల విడుదలకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 14— రాజకీయ కారణం అందరు విడుదల అవుతున్న ఈ తరుణంలోకూడా డిటెన్షన్‌లో వున్న ప్రభుత్వ సిబ్బందిని వెంటనే విడుదల చేయవలసిందిగా అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది సమాఖ్య అభ్యర్థించింది.

గౌరవాధ్యక్షుడు శ్రీ అరవిందమోహన్ అధ్యక్షతన ఇటీవల నాగపూర్‌లో రెండు రోజులపాటు సమావేశమైన సమాఖ్య జాతీయ కార్యవర్గం ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించినట్టు సమాఖ్య ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యుత్ సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

అత్యయిక పరిస్థితి అనరాదేమనకొని పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యమాలలో పాల్గొన్న ప్రభుత్వ సిబ్బందిని వారి నాయకులను కూడా సస్పెండ్ చేశారని, బర్తరఫ్‌లు చేశారని ప్రకటనలో ఆరోపించారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాలను సక్రమంగా అమలు జరపడం లేదన్న నెపంతో బీహార్, తదితర రాష్ట్రాలలో వేలాది మంది ప్రభుత్వ సిబ్బందికి నెలల తరబడి జీతాలు లభించడంలేదని కూడా ప్రకటనలో పేర్కొడు చేశారు.

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లకు 285 పరుగులు

బొంబాయి, ఫిబ్రవరి 14— ఇండియా, ఇంగ్లండు క్రికెట్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న అయిదవ టెస్టు పోటీలో నేడు మూడవరోజున ఆట విరామ సమయానికి ఇంగ్లండుజట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఆరువికెట్ల నష్టానికి 285 పరుగులుచేసింది.

టోనీగ్రిగ్ 57 పరుగులతోను, లెవర్ 7 పరుగులతోను ఆడుతున్నారు.

ఇండియా బౌలర్లలో ప్రసన్న తక్కగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసుకొన్నాడు.

ఇంగ్లండు ఆటగాళ్ళలో బోయ విరామ సమయానికి 91 పరుగులుచేసి అవుట్ కాకుండా వున్న బ్రియర్లీ విరామ సమయం తరువాత ఒక్క పరుగుకూడ చేయకుండా అవుటయ్యాడు. భోజన విరామ సమయం తరువాత వికెట్లు త్వరత్వరగా పడిపోయాయి.

ఇంగ్లండు జట్టు కేప్టెన్ విరామ సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 247 పరుగులుచేసింది. తేనేటి విరామ సమయం తరువాత రెండు వికెట్లు (నాట్, బోల్‌తర్ట్) తొందరగా పడిపోయాయి.

ఇంగ్లండు జట్టు ఓపెనర్ బ్రియర్లీ, జట్టు నాయకుడు టోనీగ్రిగ్ ఈ ఇన్నింగ్స్‌లో తక్కగా, ధాటితో ఆడి జట్టుకు జీవంపోశారని చెప్పారి.

ఇండియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 338 పరుగులు చేసింది.

లంచ్ స్కోరు

బొంబాయి, ఫిబ్రవరి 14— ఇండియా, ఇంగ్లండు క్రికెట్ జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న అయిదవ, చివరి క్రికెట్ టెస్ట్ పోటీలో నేడు మూడవ రోజున భోజన విరామ సమయానికి ఇంగ్లండు జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 170 పరుగులు చేసింది.

ఇంగ్లండు ఆటగాళ్ళలో అమిస్ 50 పరుగులకు అవుటయ్యాడు. బ్రియర్లీ 91 పరుగులతోనూ, రాండాల్ 19పరుగులతోను ఆడుతున్నారు. ఇండియా బౌలర్లలో బేడీ ఒక వికెట్ తీసుకున్నాడు.

ప్రాంతీయ ప్రచార కార్యాలయం

(1 వ పేజీ తరువాయి)

యవాద అభ్యర్థి శ్రీ గోదే మురహరికి, గుంటూరు అభ్యర్థి శేంద్రమంత్రి శ్రీ కొత్త రమురామయ్యకు అందజేసేందుకు మంత్రి శ్రీ హనుమయ్యకు అందజేశారు.

శ్రీ ప్రసాద్ ప్రసంగిస్తూ, రాజ్యపరిపాలన దక్షతతో వ్యవహరించిన శ్రీ మురహరిని విజయవాడ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికచేయడం అదృష్టమన్నాడు. శ్రీ మురహరి తల్లిదండ్రులు కృష్ణాజిల్లా వారే అయినందున స్థానికుడు కాదన్న వంకోదానికి తావులేదని శ్రీ ప్రసాద్ అన్నాడు. శ్రీ మురహరిని గెలిపించగలమని, కాంగ్రెసు ప్రతిష్ఠను పెంచగలమని కాంగ్రెసు కార్యకర్తలు తరపున శ్రీ మురహరికి ఆయన హామీ ఇచ్చాడు.

నేటి ఉదయమే ఇక్కడకు వచ్చిన శ్రీ మురహరి వెంటనే ఈ సమావేశానికి హాజరయ్యాడు. శ్రీ మురహరి తెలుగులో ప్రసంగిస్తూ, ఆంధ్రదేశానికి రాజకీయ కేంద్రమైన విజయవాడ స్థానానికి తనను అభ్యర్థిగా నిర్ణయించడం గౌరవంగా భావిస్తున్నానన్నాడు.

సభకు అధ్యక్షత వహించిన ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెసు విజయం తథ్యమన్నాడు. ఎన్నికల తర్వాత ఈ కార్యాలయం ప్రదేశ్ కాంగ్రెసు ప్రాంతీయ కార్యాలయంగా మరిచేయగలదని చెప్పాడు.

ప్రాంతీయ ప్రచార కార్యాలయ నిర్వాహకుడు, పి. వి. పి. కార్యదర్శి శ్రీ కొల్లి పాపనవీరరావురావు ప్యాగతం పలుకుతూ వివిధ వియోజకవర్గాల ప్రచార వసతులను పరిశ్కరించడం, ప్రచార కార్యక్రమాన్ని సమన్వయం చేయడం ఈ కార్యాలయం బాధ్యతగా వుంటుందని చెప్పాడు.

నేటి కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీహనుమంతరావు పూర్ణచంద్రరావు తొలి ఓటు వాయకులకు అర్పించడం మాలు చేశారు. నేటి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఉప్పులూరి మల్లికార్జునశర్మ వందన సమర్పణ చేశారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

ఇందుమూలముగా తెల్పడమేమనగా బావట్ల–వెల్లటూరు రోడ్డులో కి.మీ. 18.8 లో నుండు బ్రిడ్జి రిపేర్లకుగాను 18–2–77 నుండి మూయబడుచున్నది. కావ వాహనములు వగయారాలు పిట్టలవారి పాలెం మీదుగాను, ఇంటూరు మార్గమందును పోవలయును. ఇట్లు,

ఇ. ఇ. పీటర్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ &బి.)
గుంటూరు.

బహిరంగ వేలము

వ్యవసాయ మార్కెటు కమిటీ, జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మార్కెటు యార్డులోని 12 ప్లాట్లు 1977 మార్చి 9, 10 తేదీలలో బహిరంగ వేలము.

జగ్గయ్యపేట మార్కెటుయార్డులో వ్యాపారస్తులకు, మరియు రైతులకు, మొదలగు వారికి ఇతరిక సౌకర్యములు కలిగించుటకుగాను మార్కెటు యార్డునందలి 6_41 నెంబ్లు స్థలమునందు కొంత భాగమును 12 ప్లాటులుగా విభజించి, ఒక్కొక్క ప్లాటు 25'×100' విస్తీర్ణముతో, ఆంధ్రప్రదేశ్ టౌను ప్లానింగు డైరెక్టరు వారిచేతయూరు చేయబడిన ప్లాను ప్రకారము పావుకమ్ గోదాముల నిర్మాణమునకు గాను, ది. 9_3_77, 10_3_77 తేదీలలో ఉదయం 10_00 గంటల నుండి 1_00 గంటవరకు జగ్గయ్యపేట మార్కెటు యార్డులో బహిరంగ వేలము జరుపబడును.

కావున నమస్త ప్రజలు, ఈ సదవకాశమును జారవిడువక, బహిరంగ వేలములో పాల్గొన గోరుచున్నాము.

వేలము నియమ నిబంధనలు, తదితర విషయములు కమిటీ ఆఫీసు పని చేయు వేళలలో తెలిసికొనవచ్చును.

(సం) పి.వెంకటేశ్వరరావు
జగ్గయ్యపేట చైర్మన్
తి.11_2_77. వ్యవసాయ మార్కెటుకమిటి
జగ్గయ్యపేట

రీ టెండరు నోటీసు

రామచంద్రపురం తాలూకా హవస్ బాదా గ్రామ పంచాయతీ తాలూకు, మంచి నీళ్ళ చెరువు లోతు త్రవ్వుట కు రు. 10,000/– లు ఎస్టిమేటు విలువగల పనిని చేయుటకు సీలువేసిన టెండర్లు రిజిస్టరు కంట్రాక్టర్లవద్ద నుండి ది. 28_2_77 వ తేదీ సాయంత్రము 4_00 గం. ల వరకు పంచాయతీ సర్పంచ్‌గారిచే తీసుకొనబడును. టెండరు డిపాజిట్ నాటికిరు.5/–లు బాగన చెల్లింపని టెండరు, విచారించబడదు. ఇతర విషయములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

గ్రామ పంచాయతీ,
హవస్‌బాదా.

కోర్టు నోటీసు

గుంటూరు P. డిస్ట్రిక్టు కోర్టులో
10/AS/1976 IA 968/1976
మోతడక వెంకటేశ్వరరావు
Petr (అప్పిలెంటు)
R 4 మోతడక లక్ష్మమ్మ
C/o రావెల శ్రీరామమూర్తి
Clerk, Sub court
Narasaraopet
R 5 జూపూడి పెదమంగమ్మ
C/o జూపూడి రామకోటేశ్వరరావు
(రెస్పాండెంట్లు)

ఈ నెంబరు అప్పీలు దాఖలుచేయుటలో జరిగిన 3 రోజుల Delay ను Condone చేయించి అప్పీలు నెంబరు వేయించుటకు పిటీషన్ దాఖలుచేయగా R 4 & R 5 లకు నోటీసులు అందనందున పబ్లికేషన్ చేయుటకు ది. 19_2_77 తేదీకి వాయిదా ఎనినారు. గనుక ఆక్షేపణలు యున్న ఎడల ఆ రోజున పగలు 11_00 గంటలకు కోర్టుకు హాజరై తెలియపరచుకొనవలసినది

ఏ. మస్తాన్‌రావు,
గుంటూరు. పిటీషనరు (అప్పిలెంటు)
తేదీ 3_2_77 తరపు అడ్వకేటు.

దొంగ టెలిగ్రాం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14— చిత్తూరు నుంచి శ్రీకాళహస్తికి శ్రీ కృష్ణయ్యార్ శ్రీమతి దుక్కిణమ్మకు బోగస్ టెలిగ్రామ్ అమె కుమారుడు హరిహరన్ ఇచ్చినట్టు మొన్న తెలియవచ్చినది.

నా స్నేహితుడు రామచంద్రన్ వస్తున్నాడు. కావలసిన పాత్రలను ఇవ్వండి. పరమ జాగ్రత్తగా పాపను చేస్తాడని" అని దానిలో వున్నది. మరునాడు దుక్కిణమ్మ ఇంటికి రామచంద్రన్ అనే పేరుగల వ్యక్తి వచ్చి అమె కుమారుడు ఇచ్చిన తంతిని తెలిపి నాలుగు వందల ఖరీదు గల ఆడుపాత్రలను తీసుకొనిపోయాడు.

చెప్పిన ప్రకారం ఆ మరునాడు అతను పాత్రలను తెచ్చి ఇవ్వలేదు. పత్రాలన్నీ వెతికారు. అతను లేదు.

ఇది మోసమని గ్రహించి, చిత్తూరుకు వెళ్ళి కుమారిని అమె విచారించగా, తాను టెలిగ్రాం ఇవ్వలేదని చెప్పారు.

వెంటనే వారు పోలీసురిపోర్టు చేశారు.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కిచెన్ కారుకు అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 14— నిన్నందరాబాదు–విజయవాడ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ట్రైయిన్ ఇంజిన్ కు అనుకొని వుండే కిచెన్ కారుకు మొన్న సాయంత్రం 6_00 గంటలకు పాపటపల్లి – బమ్మం స్టేషన్ల మధ్య అకస్మాత్తుగా నిప్పు అంటుకొని మంటలు లేచాయి. వెంటనే ట్రైయిన్‌ను పాపటపల్లి చేర్చి కిచెన్ కారును దాటమంచి వేరు చేశారు.

కిచెన్ కారుకు నిప్పు అంటుకున్న సంఘటనలో ఎవరు గాయపడలేదు అని రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను పాపటపల్లిలో మూడు గంటల సేపు నిలిపివేశారు. తరువాత అది రాత్రి 9_5 గంటలకు విజయవాడకు వెళ్ళినట్టు దానిలో పేర్కొన్నారు.

ఈ అగ్నిప్రమాదం కారణాల గురించి దర్యాప్తు జరుపుతున్నట్టు వారు తెలియచేశారు.

మహాశివరాత్రికి స్పెషల్ బస్సులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14— మహాశివరాత్రి సందర్భంగా రోడ్డు రవాణా సంస్థ కృష్ణా డివిజన్ ఈ నెల 15 నుంచి 18 వరకు విజయవాడ, బందరు, గుడివాడ, నూజివీడు, తిరువూరు, జగ్గయ్యపేటల మంచి పుట్టపర్తి, శ్రీశైలం, పేదాద్రి, ముమ్మిడివరం, పెదకళ్ళేపల్లి, బలూరు, కలిదిండి, ముక్త్యాల, మేళ్ళచెరువు, బరి వెల, అమరావతికి స్పెషల్ బస్సులు నడుపుతున్నారు.

రిజర్వేషన్ సౌకర్యాలు ఆయా డిపోలలో కల్పించినట్టు డివిజనల్ మేనేజరు శ్రీ ఎస్. వెంకటనారాయణ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు ఆయా ప్రాంతాల అధికారులను కలుసుకోవచ్చు.

"ఆత్యయిక పరిస్థితివల్ల కార్మికులు నష్టపోయారు"

రాజమండ్రిలో శ్రీ బాలాజీదాస్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 14— అత్యయిక పరిస్థితి ఏర్పడిన 19 నెలలలో కార్మికులు అమితంగా నష్టపోయారని సి.ఐ.టి.యు. ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. బాలాజీదాస్ ఇక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం బోనస్ చట్టాన్ని మార్పు చేయడం ట్రేడ్ యూనియన్ హక్కులను తొలగించిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు సిబ్బంది, కార్మికుల యూనియన్ వర్కర్స్ సమావేశం ఇక్కడ శ్రీరాంపురంలో శ్రీజూపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

పేపరు మిల్లు కార్మికులకు బోనసను పెంచాలని సభలో విజ్ఞప్తి చేశారు.

ఒంగోలులో మోసంతో ఆభరణాల అపహరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఫిబ్రవరి 14— మొన్న ప్రకాశం జిల్లా పంగులూరుకు చెందిన 70 సంవత్సరాల ముదుసలి శ్రీమతి బావం నారాయణమ్మ ఒంగోలుకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్ళడానికి అద్దంకి బస్సు స్టాండుకు వెళ్ళి బస్సు కొరకు నిరీక్షిస్తుండగా పరిచయం లేని వ్యక్తి అమెవద్దకు చేరి, తాను పంగులూరు వెడుతున్నానని మోసపు మాటలు చెప్పి పరిచయం చేసుకొని, తన ఇంట పెండ్లి జరుగుతున్నదని, నగలను చేయించడానికి ఇక్కడికి వచ్చానని, అమెవద్ద బంగారపు గాజులను, ఉంగరాన్ని మాదిరిగా స్థానిక బంగారపు కొట్లలో చూపిస్తానని చెప్పి అమెను రిక్షాలో జిల్లాపరిషత్తు ఆఫీసువరకు తీసుకువచ్చి, కొట్లో చూపించి వస్తానని చెప్పి వాటిని తీసికొని పరారయినట్టు తెలియవచ్చినది.

తిరుపతి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 14—

బంగారం స్టాండర్డ్	683_00
వెండి	1243_00

బొంబాయి మార్కెట్ ధరలు

పాదరసం రెడీ	2500_00
హారతి కర్పూరం రెడీ	54_00
పెంకాలు	490_00
లవంగాలు	3220_00

మద్రాసు వెండి, బంగారం ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 14—

వెండి వెయ్యి గ్రాములు	1270_00
వెండి (10 గ్రాములు)	12_80
స్టాండర్డు బంగారం	601_00
ఆభరణాల బంగారం గ్రాము	66_25

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 14—

వేరుశెనగ పప్పు రెడీ	980_00
వేరుశెనగ నూనె రెడీ	1000.00
వేరుశెనగ పిండి రెడీ	125 00
నువ్వులనూనె క్వింటాలు	980.00
ఆముదం రెడీగా క్వింటాలు	610.00
కొబ్బరినూనె టిన్ను 16,06 కేజీలు	220.00

ధాన్యం–బియ్యం

గుడివాడ, ఫిబ్రవరి 14—

అక్కుళ్ళు ధాన్యం క్వింటాల్	84 00
మసూరి ..	96_00
మసూరి బియ్యం	160 00
అక్కుళ్ళు .. పాతవి	135_00

అపరాలు

ఒంగోలు, ఫిబ్రవరి 14—

కందులు క్వింటాల్	216_00
మినుములు	240_00
పెసలు	204_00

వేరుసెనగకాయ

విజయనగరం	233_00
నంద్యాల	275_00
అనంతపురం	305_00

వేరుసెనగ నూనె

నంద్యాల	875_00
అనంతపురం	925_00

పసుపుకొమ్ములు

దుగ్గిరాల	375_00

బెల్లం

చిత్తూరు ఒకటవ రకం	172.00
రెండవ రకం	161.00
మూడవ రకం	152.00

ఉల్లి

తాడేపల్లిగూడెం బ్యారిరకం	75_00
తిరువూరు	90_00

"శ్రీ సంజీవరెడ్డి ఆరోపణలు అనుచితం"

శ్రీ పెండేకంటి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 14— శ్రీ నీలం సంజీవరెడ్డి వంటి నాయకులు తాను సంస్థా కాంగ్రెసు విధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపించడం అనుచితమని రద్దయిన లోకసభ సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మొన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఆరు సంవత్సరాల తర్వాత చేసిన ఈ ఆరోపణ తనకు బాగా విస్మయం కలుగజేసిందని శ్రీ పెండేకంటి అన్నారు. ఇంతకాలం మాట్లాడకుండా ఈనాడు ఇట్టి ఆరోపణ చేయడం ఎన్నికల ఎత్తుగడ తప్ప మరేమీ కాదని ఆయన అన్నారు. ఇటువంటి ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరాదని శ్రీ వెంకటసుబ్బయ్య విజ్ఞప్తిచేశారు.

కొత్త న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి జీవిత విశేషాలు

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, ఫిబ్రవరి 14 — ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులలో ఒకరుగా నియమితురాలైన శ్రీమతి కోనమనేని అమరేశ్వరి నేడు ఎదవీ ప్రమాణం స్వీకరించారు.

అమె వయస్సు 47 సంవత్సరాలు. గుంటూరు జిల్లా అప్పికట్లలో రైతు కుటుంబంలో అమె జన్మించారు. రాజకీయశాస్త్రం, చరిత్రలలో అమె ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 1949 లో ఎమ్.ఎ. డిగ్రీ పుచ్చుకొని, అయూనివర్సిటీలో నే బి.ఎల్.పూర్తిచేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పూర్వం పనిచేసిన జస్టిస్ మునికన్నయ్య వద్ద అమె అప్రెంటిస్‌చేసి, 1952 లో అమె మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా నమోదయినారు

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శ్రీమతి అమరేశ్వరి 1954లో గుంటూరుకు వెళ్ళి, వృత్తి ప్రారంభించారు. 1956లో అమె హైదరాబాద్‌కు వచ్చారు.

రాష్ట్ర హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా 1975లో అమె నియమితురయినారు. 1975_76లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్ల సంఘం ఉపాధ్యక్షురాలుగా అమె పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తురాలయిన మహిళలలో అమె మొదటివారు. ఇండియాలో న్యాయవాదుల నుంచి నేరుగా హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తురాలైన మొదటి మహిళ కూడా అమెయే.

శేరళ హైకోర్టు జడ్జిగా పనిచేసి విరమించిన శ్రీమతి అన్నాదాండి, ఇప్పుడు ఆ హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తున్న శ్రీమతి జానకిఅమ్మ సబార్డినేట్ జుడిషియరీ నుంచి హైకోర్టు న్యాయమూర్తులుగా నియుక్తులయారు.

రవాణా విషయాలకు సంబంధించిన చట్టాలలో అమె నిష్ణాత. రాష్ట్రహైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేసిన తరువాత పలువురి ప్రశంసలు పొందారు.

కాంగ్రెస్ అభ్యర్థులకు ఆయుర్వేద వైద్యుల తోడ్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 14— ఆంధ్ర ఆయుర్వేద మహాసభ ఇక్కడ మార్చిలో జరుగవలసి వున్నదని, లోకసభ ఎన్నికలను పురస్కరించుకొని ఆయుర్వేద మహాసభ కార్యక్రమాలను ఏప్రిల్ నెలకు వాయిదావేసినట్టు అహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ దారాజమహర్షి తెలియచేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఒక లక్ష మంది ఆయుర్వేద వైద్యులు గ్రామాల్లో వున్నారని వారందరూ రాసున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం చేకూర్చేట్టు చూడాలని శ్రీ దారాజమహర్షి విజ్ఞప్తి చేశారు.

ప్రధాన మంత్రి ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి కృషి చేస్తున్నారని అడికాకుండా ఎటు ప్రాంతాలలో ఆయుర్వేద కళాశాలను పరిశోధనా కేంద్రాలను స్థాపించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవని ఆయన పేర్కొన్నారు.

రాజమండ్రిలో ఆయుర్వేద కళాశాలను స్థాపించుటకు యూనివర్సిటీలో సమావేశములు జరుగుతున్నాయని అన్నారు. ఆయుర్వేద వైద్య అభివృద్ధికి దోహదపడుతున్న కాంగ్రెసు ప్రభుత్వానికి ఆయుర్వేది వైద్యులు మద్దతు ఇచ్చి ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూర్చవలసిన అవశ్యకత ఆయుర్వేద వైద్యులపై వుందని శ్రీ దారా రాజమహర్షి విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రిలో కార్యాలయాల మూసివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 14— రాష్ట్రపతి మృతి వార్త అందిన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులను సంతాప సూచకంగా మూసివేశారు.

పలు సంస్థలు సంతాపాన్ని వ్యక్తం చేశాయి.

ఆస్పత్రికి వెళ్ళే డిటెన్యూలకు బేడీలు

మార్క్సిస్టు ఎం. ఎల్. ఎ. శ్రీ ఓంకార్ ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, ఫిబ్రవరి 14—మొన్న వరంగల్లు జైలునుంచి విడుదలైన శాసనసభ్యుడు శ్రీ ఎం. ఓంకార్ (మార్క్సిస్టు) మొన్న ఇక్కడ విలేకరులతోమాట్లాడుతూ ఇక్కడి జైలులో ఇంకా 50 మంది డిటెన్యూలు వున్నారని, వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారని అన్నారు.

రాజకీయ డిటెన్యూలను ఆస్పత్రికి తీసుకొని వెళ్ళేటప్పుడు వారి చేతులకు బేడీలు వేస్తున్నారని శ్రీ ఓంకార్ ఆరోపించారు.

శ్రీ ఓంకార్‌తోపాటు మరి ఏడుగురు డిటెన్యూలు మొన్న జైలునుంచి విడుదలయ్యారు.

డెలివరీ వ్యాను అమ్మకం

రన్నింగు కండిషన్‌లో వున్న 1971 మోడల్ డీజెల్ 4 వీల్ డ్రైవ్ డెలివరీ వ్యాన్ అమ్మకమునకు కలదు. కావలసినవారు బిజినస్ మేనేజర్, ఆంధ్రజ్యోతి, విజయవాడ–10 వారిని సంప్రతింపవచ్చును.

పై వాహనమును ఉ॥ గం॥ 1_00లు సా॥ గం॥ 6_00 ల మధ్య ఆంధ్రజ్యోతి కార్యాలయ ఆవరణలో తనిఖీ చేసుకొనవచ్చును.

టి. వి. అప్పారావు

కనపడుటలేదు

నాయనా గోపీ!

నీవు ఇంటినుండి వెళ్ళిన దగ్గర నుంచి మీ అమ్మ దగులుతో మంచమునపట్టినది. కాబట్టి నీవు ఎక్కడ వున్నా వెంటనే ఇంటికి రావలసినది. నీవు వున్న అడ్రసు వ్రాసిన ఇక్కడకు వచ్చుటకు డబ్బు పంపెదము.

ఇట్లు,
నీ తండ్రి: టి. వి. సుబ్బారావు,
జాలీదారు,
కుప్పం (చిత్తూరు జిల్లా)

టోపాజ్

సాంకేతికంగా మరియు నైపుణ్యతలోనూ ఎంతో దూరం సాగి పోతోంది

ఎల్లోరా పైలెట్

2 బ్యాండ్ల ట్రాన్సిస్టరు

రు. 129/- మాత్రమే

గ్యారంటీగల నాణ్యమైన తయారీ.

ఇది సత్యం
-ఆనాడూ సంఘంవుంది!
మతాచారాలను, దుష్ట భావాలను
ఖండించి, నిర్మూలించవలసిన సంఘములు
నాడూ అవసరమయ్యాయి!
ఆనాటి ఆవేశ సంఘర్షణాగ్నిలో
రగిలిన కణమే కొరొజు!!!
ఈ చిత్రంలో ఆపాత్ర మనం
వున్నంత కాలం నిలిచేది!
ఇది ఒక మహోన్నత సృష్టి!!!
ఇది రసజ్ఞుల మాట

రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి
వర్ణచిత్రం
దానవీరశూర కర్ణ
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్.టి.రామారావు బి.యు

లక్ష్మీ! భగవంతుణ్ణి దూషించకు! బాధలో... వివేకం నశించి అజ్ఞానం ఆవరిస్తుంది!

మీరు పూజించే మీ దేవుడబద్ధం! నిజంగా దయామయుడైతే పరిబద్ధ మృత్యులోకి పోతున్నపుడు మీకు ఎందుకు హెచ్చరించలేదు! ఆనాడు పేనిబిడి మీ కాలేయం నలిగిపోతున్నపుడు గుండె పగిలి ఎందుకు అరవలేదు! వాడు బొమ్మ! వట్టి రాతి బొమ్మ!



శ్రీమతి కృష్ణవేణి సమర్పణలో లక్ష్మీ ఫిల్ము కంబైన్స్ వారి
చక్రధారి (కలర్)
దర్శకత్వం: మధుసూదనరావు
నిర్మాత: యస్.యస్.అమరాధాదేవి
అత్యధిక పారితోషికం పొందిన నటులు, అనితరాజక్తి, ఉత్తమ యస్ ఫ్యాక్టర్ కంబైన్స్ (ఫిల్మ్ హౌస్)
DWARIKA

ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AJ)
P.o. Katrisarai (GAIA)

కంట్రాక్టర్లు / సబ్ కంట్రాక్టర్ల చెల్లింపులకు మీరు బాధ్యులా?

ఈ జాగ్రత్తలు తీసుకోండి:

—రు. 5,000 లకు మించిన పనికి సంబంధించిన కంట్రాక్టులు, సబ్ కంట్రాక్టుల విషయంలో నిర్ణీత రేటున × సరయిన ఆదాయం పన్ను మూలంలోనే రాబట్టటం.

—నిర్దేశించిన గడువులోగా ఈ పన్ను మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి జమకట్టడం.

మీరు:

ఎ) కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థ, చట్ట బద్ధమయిన సంస్థ, కంపెనీ, సహకార సంఘమయితే

బి) వ్యక్తి లేదా అవిభక్త హిందూ కుటుంబం కాకుండా ఇతర కంట్రాక్టరయితే

ఆదాయం పన్ను ఈ రేటున రాబట్టాలి:

కంట్రాక్టర్లు ఆ సొమ్ములో 2% వంతున

సబ్ కంట్రాక్టర్లు ఆ సొమ్ములో 1% వంతున

దీనిని పాటించకపోతే, పన్నుసొమ్ము మీ వద్ద వసూలు చేస్తారు:

★ మీరువడ్డీ చెల్లించాలి ★ శిక్షకు గురవుతారు
★ జరిమానాకు గురవుతారు
★ 3 నెలలకు తగ్గని జైలు శిక్ష అనుభవించాలి

పన్ను చట్టాలను గౌరవించండి
సాధన సంపత్తుల సమీకరణలో తోడ్పడండి.

జారీచేసినవారు:
డైరక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్
(పబ్లికేషన్స్ & పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్
న్యూ ఢిల్లీ

Davp 76/812

ఆకాశవాణి

బుధవారం, ఫిబ్రవరి 16

విజయవాడ

ఉ॥ 7-30 నూతన సోపానాలు: ఎం. సంధ్యలయ్య. 7-45 చిత్రతరంగిణి. 8-30 నాదారామం— సంగీత రూపకం. రచన: చంద్రగంటి హనుమచ్ఛాస్త్రి. సమర్పణ: ఎం ఎస్.శ్రీరాం. 9-55 క్రికెట్ వ్యాఖ్యానం. 12-05 అల్లంరాజు సోమేశ్వరరావు: గానం. 2-30 నాటినుంచి నేటిదాకా—రూపకం. రచన సమర్పణ: సత్యం శంకరమంచి. సా॥ 7-15 సాహితీస్రవంతి. కె సత్యనారాయణ. సి. సుందరరామశర్మ. 9-15 ఆంధ్రప్రవచనం. 9-30 లలిత సంగీతం: మల్లాది సూరిబాబు. 10-50 శివస్తుతి.

హైదరాబాద్—ఎ

ఉ॥8-40 చంద్రశేఖరవిలాసం—నాటకం. మ॥ 12-40 లలితకుసుమకళ: రచన: సి.వి. రాము. 1-00 చిత్రసీమ. 1-30 ఆంధ్రప్రదేశ్ పుపెన్స్ కో.ఆపరేటివ్ సైన్స్ కార్పొరేషన్—రూపకం. సా॥ 5-15 బి. వి. రామన్. బి. వి. లక్ష్మణన్: గానం. 7-15 పాడినకుసుమాల మేళ: నిర్వహణ: దాక్టరు వి. నారాయణరావు. 8-00 మీదుకోరినపాటలు. 8-45 లలితసంగీతం: ఎ.వి. సావిత్రి. 9-45 స్వాతి—సాహిత్య పత్రికా కార్యక్రమం—త్రిలింగక్షేత్ర ప్రశస్తి—దాక్టరు దివాకర్ల వెంకటావధాని. తిమ్మని శివభక్తి—దాక్టరు ఎ. రాజేశ్వరిశర్మ. అలంపురం క్షేత్రమునకు సంబంధించిన సంస్కృతాంధ్ర కావ్య సాహిత్యం—క్షేత్రమహిమ గడియారం రామకృష్ణశర్మ. శివస్తుతి—కె. రాజన్నశర్మ. పద్మావతీనగరం సమర్పణ: కేశవపంతుల నరసింహశాస్త్రి. 11-00 లింగోద్భవ మహాభిషేకం: శ్రీశైలందేవాలయంనుంచి ప్రత్యక్ష వ్యాఖ్యానం.

హైదరాబాద్—బి

యువవాణి: ఉ॥ 7-10 ఆనంద్ మోహన్ గానం. నరసింగరావు, పంచపాటి: తబ్లా. 7-25 టి. ఆర్. ఆనందశయనం ఆంగ్ల ప్రవచనం. 7-55 చిత్రసీమ. సా॥ 6-15 ఏ ఆర్. వత్సల, ఏ.ఆర్. ఉమ: గానయుగళం. 7-05 ఆంధ్ర సారస్వత పరిషత్తు పక్షాన సాహిత్య కదంబకార్యక్రమం:

కడప

ఉ॥ 6-40 సుధాసితాలు: పులిపాటినుబ్బరామయ్య. 7-20 ఎన్. రంగనాయకశర్మ: గానం. 8-30 చిత్రమంజరి. సా॥ 5-15 వి ఎం. సోమన్న: వీణ. 8-00 షెడ్యూల్డు కులాలవారికి ఉద్యోగావకాశాల గురించి వార్తలు. 8-05 అభిదుని.

మద్రాసు—బి

సా॥ 6-00 పాశ్చాత్య సంగీతం, 8-00 క్రీడాభిరామం, 8-15 వి సి. పద్మ. విజయ విశ్వనాథ్: వీణ, 9-30 చిరంజీవి మావవుడు నాటకం. రచన: గొల్లపూడి మారుతీరావు. 10-00 పాశ్చాత్య సంగీతం.

ఖండసారి మగర్ ఫ్యాక్టరీలకు

సర్వరులైన రబ్బరు బైండింగ్ వాల్వులు, స్పేరు ప్యాకింగులు, సర్వరైజేషన్ సెప్టింగ్ పేపర్లు, సెంట్రి ఫ్యూగల్ కాపర్ మెష్‌లు, హైడ్రాలిక్ బిక్కిట్లు, క్లిప్పు టైపు C—I గేటు వాల్వులు, షాప్టింగులు, బాలు, రోలు మరియు గన్‌మెటల్ బేరింగులు, డస్‌లప్ రబ్బరు బెల్టులు, V బెల్టులు, పెన్నరు V. బెల్టులు మొదలగునవి రెడీ స్టాకు నుండి లభించును.

సర్కార్స్ లక్ష్మీ మిల్ స్టోర్సు
కాన్వెంటు వీధి, విజయవాడ—520 001
ఫోన్: 73674

వరుసగా ఆరవసారి ప్రకాశ్‌కు బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్

జలంధర్, ఫిబ్రవరి 14—జలంధర్‌లో ముగిసిన జాతీయ బాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలలో కర్నాటకకు చెందిని పదుకొనే ప్రకాశ్ జాతీయ చాంపియన్‌షిప్‌ను గెల్చుకున్నాడు.

జాతీయ చాంపియన్‌షిప్‌ను గెల్చుకొనడం ప్రకాశ్ ఇది వరుసగా ఆరవసారి. విన్న జరిగిన ఫైనల్స్‌లో అందు మహారాష్ట్రకు చెందిన ఉదయపావర్‌ను 15-5, 15-11 స్కోరుతో ఓడించాడు.

స్త్రీల చాంపియన్ షిప్‌ను రైల్వేలకు చెందిన అమిమియా గెల్చుకున్నది. ఆమె ఈ చాంపియన్‌షిప్‌ను గెల్చుకోవడం వరుసగా ఇది నాల్గవసారి.

డబుల్స్‌పోటీలో ప్రకాశ్ డిసౌజాలు నిన్న ఫైనల్స్‌లో విజయం సాధించారు.

విజీ ట్రోఫీ ఫైనల్

హైదరాబాద్, ఫిబ్రవరి 14—విజ్జీట్రోఫీ క్రికెట్ పోటీ ఫైనల్స్‌లో నిన్న రెండవ రోజు ఆట ముగిసే సమయానికి పశ్చిమ మండలం జట్టు మూడు వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది అంతకుముందు ఉత్తర మండలం జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్లకు 528 పరుగులుచేసి డిక్లేర్ చేసింది. ఈ పోటీ నాలుగు రోజుల ఆటగా తుంది. పోయిన సంవత్సరం ఈ ట్రోఫీని ఉత్తర మండలం జట్టు గెల్చుకున్నది.

ఉత్తర మండలం జట్టులో కరుణ్ టుబే 159 పరుగులు చేయడం ఒక విశేషం.

బార్బడాస్—పాకిస్తాన్ క్రికెట్ పోటీ

బ్రిడ్జ్‌టౌన్, ఫిబ్రవరి 14— పాకిస్తాన్ జట్టుకు బార్బడోస్ జట్టుకు ఇక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీలో నిన్న రెండవ రోజున బార్బడాస్ జట్టు తమ మొదటి యిన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 188 పరుగులు చేసింది. అంతకు ముందు పాకిస్తాన్ జట్టు 9 వికెట్లకు 443 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

మందకొడిగా సాగిన మొదటి రెండు రోజుల ఆట

బొంబాయి ఫిబ్రవరి 14—

బొంబాయి క్రికెట్ టెస్టులో ఆటు ఇంగ్లండు జట్టుగాని, ఇటు ఇండియా జట్టుగాని మొదటి రెండు రోజులలో ఎటువంటి చొరవను తీసుకుని ఆడలేదు టెస్టుపోటీలో ఇది సహజమే. అయితే ఈ టెస్టు బహుశా అత్యంత ఆసక్తికరంగా ముగుస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ టెస్టు పోటీలో మొదట ప్రకటించిన కార్యక్రమం ప్రకారం ఇవ్వాళ (సోమవారం) విశ్రాంతి దినం. అయితే స్వర్గీయ శ్రీ అహ్మద్ భౌతిక కాయానికి నిన్న అంత్యక్రియలు జరిగిన కారణంగా నిన్న విశ్రాంతి దినంగా పరిగణించారు. ఇవ్వాళ రేపు ఎల్లుండి టెస్టుపోటీ సాగుతుంది.

రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు తమ మొదటి యిన్నింగ్స్‌లో 338 పరుగులకు ఆలౌట్ కాగా, ఇంగ్లండు జట్టు వికెట్ నష్టపోకుండా 99 పరుగులు చేసింది.

ఈ సీరిస్ దృష్ట్యా చూస్తే యీ టెస్టు పోటీకి ఎక్కువ ప్రాధాన్యం లేదు. సీరిస్‌ను అప్పుడే యింగ్లండు గెల్చుకున్నది. అయితే ఈ టెస్ట్‌లో గెలవటంవల్ల ఇండియా జట్టు ఇదివరకు కోల్పోయిన తన ప్రతిష్టను కొంతలో కొంతయినా తిరిగిపొందే అవకాశం వుంది.

ఇంగ్లండు బ్యాటింగ్ బలాబలి పరిశీలిస్తే వాళ్ళు ఈ పోటీని డ్రా చేయడానికే ఎక్కువ ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోంది. కాబట్టి ఇండియా బౌలర్లు బాగా బౌల్ చేసి వారిని వీలయినంత తక్కువ స్కోరుకు వీలయినంత తొందరగా ఔట్ చేయవలసి వుంటుంది.

పోస్టల్ బ్యాలట్‌కు అర్హులైనవారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—ఎన్నికలలో పోస్టు ద్వారా ఓటుచేయడానికి భారత రాష్ట్రపతి, గవర్నర్లు వంటి ప్రత్యేక ఓటర్లతో బాటు ఎలెక్షన్ డ్యూటీలో గలవారు మరియు ఈ క్రింది ఆరు రకాల ఓటర్లు అర్హులు:

1. సైనిక దళాల సభ్యులు.
2. 1950 సైనిక చట్టం నిబంధనలు వర్తించే ఏ సైనిక దళంలోని సభ్యులైనా పోస్టు ద్వారా ఓటుచేయవచ్చు.
3. ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న ఏ రాష్ట్రానికి చెందిన సాయుధ పోలీసులైన పోస్టుద్వారా ఓటుచేయవచ్చు.
4. భారత ప్రభుత్వం తరపున ఇతర దేశాలలో పనిచేస్తున్నవారు.
5. పైన పేర్కొన్న వ్యక్తులతో నివసిస్తున్న వారి భార్యలు కూడా ఈ రకంగా ఓటుచేయవచ్చు.
6. దేశ రక్షణ నిబంధనల ప్రకారం ప్రస్తుతం అమలులో గల ఏ చట్టం క్రింద నైనా అరెస్టయి ఉన్నవారు.

1, 6 రకాలకు చెందినవారు తమ తమ నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదై ఉండాలి.

పైన పేర్కొన్న ప్రత్యేక ఓటర్లుగా ఈ క్రింది పద్ధతి నిర్వహించేవారు పరిగణింపబడతారు:

భారత రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర, రాష్ట్రాల మంత్రులు, కేంద్ర, రాష్ట్రాల డిప్యూటీ మంత్రులు, లోకసభ స్పీకరు లేక రాష్ట్రాల అసెంబ్లీస్పీకర్లు, రాష్ట్రాల శాసనమండలుల చైర్మన్‌లు

కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లోకసభ లేదా రాష్ట్రాల అసెంబ్లీల డిప్యూటీ స్పీకర్లు, రాజ్యసభ లేదా శాసన మండలుల డిప్యూటీ చైర్మన్లు, పార్లమెంటు లేక రాష్ట్ర లెజిస్లేచర్ల సెక్రటరీలు. ఎలెక్షన్ డ్యూటీలో పోలింగ్ ఆఫీసర్‌గానో, ప్రిసైడింగ్ ఆఫీసర్‌గానో లేక ప్రభుత్వం నియమించిన ఇతర ఎన్నికల నిర్వాహక పదవిలోనో ఉండిన వ్యక్తులకు కూడా ఈ అవకాశం ఉంటుంది.

విజయరాజే సింధియా విడుదల

లోహార్, ఫిబ్రవరి 14— రద్దయిన లోకసభలో జనసంఘ సభ్యురాలు శ్రీమతి విజయరాజే సింధియాను నిర్బంధం నుంచి విడుదల చేయాలని మధ్య ప్రదేశ్ ప్రభుత్వం మొన్న ఆదేశాలు జారీ చేసింది. శాసనసభ్యుడు శ్రీ హరిదాసాంజోషి, శ్రీ శీతల్ సాహూలను కూడా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ప్రజాస్వామ్య కాంగ్రెస్ రాష్ట్ర శాఖ కార్యవర్గం సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14—సీట్ల పద్ధతిపై ప్రజాస్వామ్య కాంగ్రెస్ నాయకులతో చర్చలు కొనసాగిండానికై జనతా పార్టీ ప్రముఖ నాయకులు నేడు ఇక్కడికి వస్తున్నారు.

ఈ రెండు పార్టీల నాయకులు గుంటూరు, విజయవాడలలో గత రెండు రోజులుగా చర్చలు జరిపారు. ప్రజాస్వామ్య కాంగ్రెస్ నాయకులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ రంగారావు, తదితరులు నిన్న ఇక్కడికి తిరిగివచ్చారు.

ప్రజాస్వామ్య కాంగ్రెస్ రాష్ట్రశాఖ కార్యవర్గం ఎల్లుండి ఇక్కడ సమావేశమై, జనతా పార్టీ నాయకులతో సీట్ల సర్దుబాటు విషయమై తుదినిర్ణయం గైకొంటుంది.

రాష్ట్రస్థాయి నాయకుల చర్చలలో అంగీకారం కుదరకపోతే, ఢిల్లీలో ఉభయ పార్టీల నాయకులు ఈ విషయం చేపట్టి అంగీకార యోగ్యమైన ఏర్పాటు కుదుర్చుకొంటారని విశ్వసర్గాలవారు పేర్కొంటున్నారు.

రాష్ట్ర ప్రజాస్వామ్య కాంగ్రెస్‌చే అభ్యర్థుల పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 14— ప్రజాస్వామ్య కాంగ్రెస్ రాష్ట్రశాఖ కార్యాలయం నిన్న సెక్రటేరియట్ రోడ్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం "ఆరాధ్యం"లో లాంఛనంగా ప్రారంభమైంది.

లోకసభ ఎన్నికలలో తమ పార్టీ తరపున నిర్ణయించే అవకాశాలుగల అభ్యర్థుల పరిశీలనను కార్యాలయం ప్రారంభించింది.

అభ్యర్థులుగా నిర్ణయించే అవకాశంవున్న వారి జీవితచరిత్రలు, తమ నియోజకవర్గాలకు సంబంధించిన ఇతర వివరాలు ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నంలోగా పంపవలసిందిగా ఆయా వ్యక్తులకు సందేశాలు ఇవ్వడం జరిగింది.

ఆదేరోజు మధ్యాహ్నం కార్యవర్గం సమావేశం విపారను చేయవలసిన అభ్యర్థుల తుది జాబితాను నిర్ధారం చేస్తుంది

సాధ్యమైనంతత్వరలో జిల్లా, తాలూకా, పట్టణ స్థాయిలలో తమ పార్టీ శాఖలను ఏర్పాటుచేయాలని, ప్రజాస్వామ్య కాంగ్రెస్ రాష్ట్ర శాఖ నిర్ణయించింది.

తమతో సహకరించి, పేర్లు, పూర్తి వివరాలు పైన తెలిపిన తమ కార్యాలయానికి పంపవలసిందిగా రాష్ట్రశాఖ ప్రజలు, అనుభవజ్ఞులైన నాయకులు, కార్మికులు, యువకులను కోరింది.

కాంగ్రెస్ పార్టీకి హుజూర్‌నగర్ సమితి అధ్యక్షుడు రాజీనామా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, ఫిబ్రవరి 14—హుజూర్ నగర్ సమితి కాంగ్రెస్ అధ్యక్షుడు, నేరేడుచెర్ల సర్పంచ్ శ్రీ కె. వీరంరెడ్డి కాంగ్రెస్ పార్టీకి, తన పదవికి మొన్న రాజీనామా చేసి, అయిదు వందలమంది కార్యకర్తలతో సహా జనతా పార్టీలో చేరారు.

ఈ విషయాన్ని శ్రీ రెడ్డి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీలో నానాటికీ నియంతృత్వ ధోరణులు మితిమీరిపోతున్న దృష్ట్యా తాను ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు

మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ కె. వెంకట రామారావు మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14—రాష్ట్ర విధానసభ మాజీ సభ్యుడు శ్రీ కె. వెంకట రామారావు గుండెపోటు వచ్చి ఇటీవల ఢిల్లీలో మరణించారు. ఆయన వయసు 63 సంవత్సరాలు. శ్రీ వెంకట రామారావుకు ముగ్గురు కుమారులు. నలుగురు కుమార్తెలు వున్నారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం లోకసభ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు పార్టీ టిక్కెట్టు కోసం ఆయన ఇటీవల ఢిల్లీకి వెళ్ళారు. కాని గుండెపోటు రావడంతో మూడు నిమిషాలలోనే శాశ్వతంగా కన్నుమూశారు.

శ్రీ వెంకటరామారావు భౌతికకాయాన్ని మొన్నరాత్రి విమానంలో ఇక్కడికి తీసుకొని వచ్చారు. తరువాత అంత్యక్రియలనిమిత్తం కారులో నల్లగొండకు తీసుకొని వెళ్ళారు.

నల్లగొండ జిల్లాలో సహకార ఉద్యమానికి నాయకత్వం వహించిన శ్రీ రావు ఆ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడుగాకూడా పనిచేశారు. రాష్ట్ర కాంగ్రెసు కమిటీలో కూడా చురుకుగా పనిచేశారు.

తమిళనాడులో లోకసభ ఎన్నికల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్ల నిమిత్తం అన్ని తరగతులకు చెందిన దాదాపు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సమీకరించవలసివస్తుందని తిరుచిరాపల్లి వార్త.

రేపే విడుదల!

కొబిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం.

విజయవాడ	—	శ్రీ లక్ష్మీ టాకీస్
	—	శ్రీ వెంకటేశ్వర (ఎ.సి.)
గుంటూరు	—	లిబర్టీ థియేటర్
	—	హరిహర మహల్
విశాఖపట్నం	—	సంగీత్ (ఎ. సి.)
	—	జోతి థియేటర్
రాజమండ్రి	—	స్వామి టాకీస్
	—	ఊర్వశి (ఎ. సి.)
కాకినాడ	—	ఆనంద్ (ఎ. సి.)
నెల్లూరు	—	న్యూటాకి పిక్చర్ ప్యాలెస్
	—	శ్రీనివాస మహల్
విజయనగరం	—	మినర్వా టాకీస్
ఏలూరు	—	శ్రీ గోపాలకృష్ణ టాకీస్
భీమవరం	—	శ్రీ వెంకట్రామా టాకీస్
మచిలీపట్నం	—	రాధికా థియేటర్
తెనాలి	—	శ్రీ రామకృష్ణా టాకీస్
గుడివాడ	—	శ్రీ వెంకటేశ్వర థియేటర్
శ్రీకాకుళం	—	శ్రీనివాస మహల్
అనకాపల్లి	—	శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్
అమలాపురం	—	శ్రీవెంకటేశ్వర (డీలక్సు)
తాడేపల్లిగూడెం	—	రామ్ తులసీ థియేటర్
తణుకు	—	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
నిడదవోలు	—	శ్రీ వెంకటేశ్వరి టాకీస్
ఒంగోలు	—	రత్నమహల్
చీరాల	—	నాజ్ థియేటర్
నరసరావుపేట	—	శ్రీ సత్యనారాయణ టాకీస్
చిలకలూరిపేట	—	భాస్కర్ పిక్చర్ ప్యాలెస్
అనంతపూర్	—	సంఘమేష్ థియేటర్
కడప	—	బాలాజీ థియేటర్
తిరుపతి	—	ప్రతాప్ టాకీస్
బళ్ళారి	—	నటరాజ్ (70 ఎం. ఎం.)
చిత్తూరు	—	శ్రీనివాస (డీలక్స్)
హైదరాబాద్	—	సుదర్శన్ (70 ఎం. ఎం.)
	—	మీ రా
	—	శో భ నా
సికింద్రాబాద్	—	అం జ లి
వరంగల్	—	న రో జ్
	—	కాకతీయ
నిజామాబాద్	—	ర మే ష్
ఖమ్మంమెట్	—	రాఘవ మహల్

త్వరలో

కర్నూలు — విక్టరీ టాకీస్

విజయ సురేష కంబైన్స్

సావాసగాళ్లు

యస్ మనకలర్

నిర్మాత: డి.రామానాయుడు దర్శకత్వం: బోయిన సుబ్బారావు

ఈ రోజు రాత్రి 9-30 గం॥లకు హైదరాబాద్, విజయవాడ వివిధభారతిలో ప్రత్యేక కార్యక్రమం వినండి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010, Editor: Nanduri Ramamohana Rao